ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 29.5
కనిష్ఠం 21.4

ANDHRAJYOTHY

నల్లగొండ

5

బుధవారం 15 అక్టోబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.80 (311.4474)	84,045	84,045
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.28 (4.27)	8,598.55	8,969.37
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	172.833 (42.4733)	74,590	81,966

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.220



మద్యం దుకాణాల టెండర్ల దాఖలుకు ఇంకా నాలుగురోజులే గడువు మిగిలింది. ఇప్పటివరకు జిల్లాలో 154 దుకాణాలకు గాను 98 దుకాణాలకు సంబంధించి 329 టెండర్లు దాఖలయ్యాయి. రానున్న నాలుగు రోజుల్లో లక్ష్యం మేర దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

మద్యం టెండర్లకు 4 రోజులే గడువు

- ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 329
- వచ్చే నాలుగు రోజుల్లో భారీగా వస్తాయని ఆశాభావం
- మునుగోడు ఎమ్మెల్యే షరతులతో కలకలం
- ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం దుకాణాలు

ప్రభుత్వ నూతన మద్యం పాలసీ మేరకు 2025-27 ఎక్సైజ్ సంవత్సరంలో (2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు) టెండర్ దక్కించుకున్న దరఖాస్తుదారులు వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుంది. మద్యం టెండర్లకు రెండేళ్ల క్రితం జిల్లా నుంచే భారీగా దరఖాస్తులు రాగా, ఈ దఫా ఆ వాతావరణం కనిపించడం లేదు. దీంతో దరఖాస్తుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గే అవకాశం ఉంది. దరఖాస్తు ఫీజు రూ.3లక్షల వరకు నాన్‌రిఫండబుల్ కావడంతో ఎన్ని ఎక్కువ దరఖాస్తులు వస్తే ప్రభుత్వానికి అంత ఆదాయం సమకూరుతుంది. గతంలో ఈ రుసుము రూ.2లక్షలు ఉండగా, నూతన పాలసీ ప్రకారం ఫీజు మొత్తాన్ని రూ.3లక్షలకు ప్రభుత్వం పెంచింది. ఫీజు పెరగడం కూడా దరఖాస్తులు తక్కువ వచ్చేందుకు కారణంగా తెలుస్తోంది.

ఇప్పటివరకు 329 దరఖాస్తులు


జిల్లాలో 154 మద్యం రిటైల్ దుకాణాలకు ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా, ఇప్పటివరకు 98 దుకాణాలకు సంబంధించి 329 దరఖాస్తులు వచ్చాయి. మంగళవారం ఒక్కరోజే 154 దరఖాస్తులు రావడంతో రానున్న నాలుగురోజులు భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనావేస్తున్నారు. జిల్లాలోని 154 దుకాణాల్లో ఎస్టీలకు నాలుగు, ఎస్సీలకు 14, గౌడ సామాజికవర్గానికి 34 దుకాణాలు కేటాయించారు. జనరల్ దుకాణాలకు, ప్రధానంగా మండలాల్లో ఒక్కో దుకాణం ఉన్న చోట, పట్టణాల్లో, జాతరలు, ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లోని దుకాణాలు, జాతీయరహదారులు, పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలకు భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

గతంలో భారీ ఆదాయం

జిల్లాలో 2023లో జరిగిన మద్యం టెండర్లలో భారీగా దరఖాస్తులు నమోదయ్యాయి. ఆ సమయంలో రూ.2లక్షల నాన్ రిఫండబుల్

- మిగతా 8వ పేజీలో...

మద్యం దుకాణాలకు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవాలి



రామగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): 2025-27 సంవత్సరానికి మద్యం టెండర్లకు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ 21 ఏళ్లు నిండి ఉన్నవారు రూ.3లక్షల నాన్ రిఫండబుల్ డీడీతో దరఖాస్తు సమర్పించాలన్నారు. ఎవరైనా సిండికేట్‌గా ఏర్పడి తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడానికి కారణమైతే, ప్రభుత్వ ఆదాయానికి నష్టం వచ్చినట్లు చేస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18 చివరి తేదీ అని పేర్కొన్నారు.

- సంతోష్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

మసకబారిన తెల్లబంగారం

- చేతికొచ్చే దశలో నేలపాలు
- పంట దెబ్బతినడంతో తొలగిస్తున్న రైతులు

మిర్యాలగూడ వ్యవసాయం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నా పేరు మల్లికంటి శంకర్. త్రిపురారం మండలం జి.అన్నారం మా గ్రామం. నేను ఈ ఏడాది ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశా. జూన్ మొదటి వారంలో వర్షం కురియడంతో పత్తి విత్తనాలు విత్తా. తరువాత కరువు పరిస్థితులు ఏర్పడటంతో విత్తనాలు మొలకెత్తలేదు. అదే నెల 30న మళ్లీ విత్తనాలు వేశా. రెండు సార్లు కలిపి ఎకరానికి ఆరు ప్యాకెట్లు విత్తనాల లెక్కన సుమారు రూ.5,400 వరకు ఖర్చు వచ్చింది. ఇప్పటి వరకు మూడు సార్లు ఎరువులు, రెండు సార్లు మందులు, కలుపు తీత, దుక్కి, ఖర్చులు కలిపి ఎకరాకు రూ.25వేల వరకు పెట్టుబడి వచ్చింది. మొత్త ఆరు ఎకరాలకు రూ.1.50లక్షల వరకు వ్యయం అయింది. జూలై నెలలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదు. దీంతో పంట ఎదుగుదల లోపించింది.

ఆగస్టు మొదటి వారంలో వర్షాలు మొదలు కావడంతో పూత, కాయ దశలో పంట బాగా దెబ్బతిన్నది. మిగిలిన కాయ నుంచి పత్తి తీయడం మొదలు పెట్టే సరికి వరుసగా కురుస్తున్న వర్షాలకు కాయలో నీళ్లు చేరి చేతికి రాకుండాపోయింది. ఎకరానికి రెండు మూడు దఫాలుగా తీస్తే కనీసం 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఇప్పటి



వర్షాలకు దెబ్బతిన్న పత్తితో రైతు శంకర్

వరకు క్వింటా పత్తి చేతికి రాలేదు. ఎకరానికి రూ.10వేలు కౌలుతో పాటు పెట్టుబడి రూ.25వేలు కలిపి మొత్తం రూ.35వేల వరకు నష్టం వచ్చింది. పంట పూర్తిగా దెబ్బతినడంతో మూడు ఎకరాల్లో పంట తీసేసి రబీలో వరి నాటేందుకు మడులు సిద్ధం చేస్తున్న. ఏడాది పత్తి సాగు చివరకు కన్నీళ్లు మిగిల్చింది.

● వివరాలు 6లో..

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సదర్ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం ఎన్జీ కళాశాల మైదానంలో ఈనెల 25న నిర్వహించే యాదవుల సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సదర్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మద్దిశ్రీనివాస్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు, కాంగ్రెస్ సీనియర్ నేత అల్లి సుభాష్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో యాదవ సంఘం నేతలతో కలిసి సదర్ సమ్మేళనం పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని సదర్ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవానికి యాదవ ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదవ బంధువులంతా హాజరై ఐక్యత చాటాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జీవీ.యాదవ్, విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అల్లి వేణుయాదవ్, యాదవ సంఘం నాయకులు బెల్లి నాగరాజు, గంగుల వంశీచందు, వెంకన్న, రవి, మల్లేష్, యాదగిరి, పవన్, లింగయ్య, శివ, శంకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మునుగోడు రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కపాస్ కిసాన్ యాప్‌ను పత్తి రైతులు ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. పత్తి విక్రయానికి ఈ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని సమీపంలోని జిన్నింగ్ మిల్లులో విక్రయించవచ్చన్నారు. సీసీఐ నాణ్యతా ప్రమాణాల మేరకు పత్తి తీసుకెళ్లి మద్దతు ధర పొందాలన్నారు. తేమ 8శాతం ఉంటే క్వింటాకు రూ.8,110, తేమ 9శాతం ఉంటే రూ.8,028, 10శాతం ఉంటే రూ.7,947, 11శాతం ఉంటే రూ.7,866, 12శాతం ఉంటే రూ.7,785 వరకు ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బి.వేణుగోపాల్, వ్యవసాయాధికారి పద్మజ, మల్లేష్, ఏఈవోలు మాదగోని నర్సింహగౌడ్, వహీద్, యాదగిరి, నిఖిల్, వెంకటేష్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయ విహార్ అతిథి గృహంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారికే కాంగ్రెస్ పదవులు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక విజన్‌తో పనిచేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన కార్యకర్తలు, ముఖ్య నాయకుల నుంచి ఆయన అభిప్రాయసేకరణ చేశారు. అందులో బీసీ సామాజికవర్గం నుంచి అనుముల మండలానికి చెందిన రాజారమేష్‌యాదవ్, నిడమనూరు మండలానికి చెందిన కొండేటి మల్లయ్య పేర్లను ఎక్కువగా సూచించినట్టు ఆయన తెలిపారు. ఏది ఏమైనా అధిష్ఠానం నిర్ణయం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందన్నారు. కాగా, డీసీసీ అధ్యక్ష పదవి రాజరమేష్ యాదవ్ దరఖాస్తు చేశారు. ఏఐసీసీ పరిశీలకుడిని కొండేటి మల్లయ్య శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన సాగర్ ప్రధాన డ్యాంను తిలకించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత, జిల్లా మహిళాఅధ్యక్షురాలు గోపగాని మాధవి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసేలా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని, ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీల సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలులో భాగంగా మిల్లర్లు ఐదు రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలన్నారు. మిల్లర్ల సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అనంతరం మద్దతు ధరపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం తరఫున ప్రభుత్వ వైద్యశాలకు ఎక్స్‌రే యంత్రాన్ని అందించడంపై కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డీఎం గోపికృష్ణ, వ్యవసాయాధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీనివాస్, నారాయణ, భద్రాద్రి, యాదగిరి పాల్గొన్నారు.



నల్లగొండ ఎన్జీ కళాశాలలో మార్నింగ్ వాక్ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు

మద్దతు ధర పొందాలి

(ఆంధ్రజ్యోతి, కనగల్, చిట్యాల): ఐకేపీ కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండలంలోని దోరెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. చిట్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ, రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రం వద్ద తాగునీరు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. వర్షాలకు ధాన్యం రాశులు తడవకుండా టార్పాలీన్లు అందుబాటులో ఉంచాలన్నారు. దోరెపల్లి కేంద్రానికి పెద్దమొత్తంలో ధాన్యం రానున్న నేపథ్యంలో విశాలమైన స్థలానికి తరలించాలన్నారు. ఇదిలావుంటే శాబ్దులాపురం, రేగట్టే, పొనుగోడు, రాంచంద్రాపురం, మదనాపురం, బుడుమర్లపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో ఎ.శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎస్‌వో వెంకటేశం, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, డీపీఎం రామలింగయ్య, ఏవో అమరేందర్‌గౌడ్, ఎంపీవో వీరబాబు, ఏపీఎం మైసేశ్వర్‌రావ్, రాయల రాజేశ్వరి, విజయ, ప్రభాకర్, ఇద్దయ్య, చిట్యాల మార్కెట్ కార్యదర్శి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో సింథటిక్ ట్రాక్

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానంలో క్రీడా సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్‌కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటుపై దృష్టి సారిస్తామన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు, గోనారెడ్డి, శౌరయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి, సరళ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సీడీపీవో టి.నిర్మల

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలతో పాటు ఐదేళ్లలోపు చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సీడీపీవో టి.నిర్మల అన్నారు. మంగళవారం పట్టణంలోని బోయవాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, మాన్యం చెల్కలోని ఉర్దూ మీడియం బాలికల పాఠశాలలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మానవ పరిణామ క్రమంలో ఆహార అలవాట్లలో సమతుల్యత పాటించడంపై ఎవ్వరికీ తగిన అవగాహన లేదన్నారు. అందుకే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధకశక్తి పెరగడంతోపాటు రక్తహీనత, విటమిన్ లోపాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జయమ్మ, సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజద్, అంగన్‌వాడీ టీచర్లు గుత్తా జ్యోతి, కవిత, ప్రేమలత, స్వరూప, అయేషా, ఉమేరా, రాజేశ్వరి, భారతి, లక్ష్మమ్మ, పద్మావతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీడీపీవో నిర్మల

18న బంద్‌ను విజయవంతం చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామరాజు

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేందుకు జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరిరామరాజు పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలో జరిగిన బీసీ సంఘాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం అయ్యాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. జనాభాలో 60శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 9కి వ్యతిరేకంగా రెడ్డి జాగృతికి చెందిన నాయకులు అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. దీనికి నిరసనగా 17న నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. బీసీ సంఘాల మేధావులు, యువకులు, విద్యార్థులు, మహిళలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. సమావేశంలో నాయకులు దుడుకు లక్ష్మీనారాయణ, కంది సూర్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, మిర్యాల యాదగిరి, కేశబోయిన శంకర్, నల్లసోమ మల్లయ్య, చీర పంకజ్‌యాదవ్, నకిరేకంటి కాశయ్య, పిల్లి రామరాజు, గండిచెరువు వెంకన్న, చిలుక రాజు సతీష్, చిలుకరాజు చెన్నయ్య, వైద్యుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



బీసీ సంఘాల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

బౌద్ధం జీవన విధానాన్ని తెలిపే మార్గం

ప్రొఫెసర్ మహేష్ దియోకర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మహేష్ దియోకర్

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బౌద్ధం మతం కాదని, అది జీవన విధానం తెలిపే ధమ్మ మార్గమని పూణేకు చెందిన ప్రొఫెసర్ మహేష్ దియోకర్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధమ్మ విజయ దశమి వేడుకల్లో ఆయన మాట్లాడారు. అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజును ధమ్మ విజయ దశమిగా నిర్వహిస్తారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడా అక్టోబరు 14న బౌద్ధాన్ని స్వీకరించారని పేర్కొన్నారు. బౌద్ధ ధమ్మంలో సమత, మమత, సహోదర తత్వం విరాజిల్లిందన్నారు. పాళీ భాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలలకు చక్రవర్తి అశోకుడు విస్తరింపజేశాడని తెలిపారు. అలాగే సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు మనిషిలో ప్రేమ, కరుణ, సద్ధర్మాన్ని సాధించడానికి బుద్ధ ధమ్మను అంబేడ్కర్ పాటించారన్నారు. భావితరాలకు బౌద్ధం గొప్పతనాన్ని తెలియజేయాలంటే ఇక్కడ బౌద్ధ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, తెలంగాణకు ల్యాండ్ మార్క్‌గా బుద్ధవనం నిలుస్తుందన్నారు. బుద్ధిస్ట్ స్టడీస్‌లో సర్టిఫికెట్ ప్రోగ్రాంను అందించేందుకు, బుద్ధవనంలో విశ్వవిద్యాలయ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో బుద్ధవనంలో బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, త్వరలో రూ.25కోట్ల వ్యయంతో బుద్ధవనంలో బుద్ధుడి జీవిత విశేషాలను తెలిపే 2,500 చిత్రాలతో డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తొలుత బుద్ధుడి పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహాస్తూపంలో ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో బీసీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, డీటీవో శివాజీ, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనాయక్ బాధితులు అధైర్యపడొద్దు : ఎస్పీ

6

మసక బారిన తెల్లబంగారం

● నీరు గారిన ఆశలు ● చేతికొచ్చే దశలో నేలపాలు ● ప్రకృతి వైపరీత్యాలతో పంటకు ముప్పు ● పంట దెబ్బతినడంతో తొలగిస్తున్న రైతులు



అధిక వర్షాలతో తెగుళ్లు వ్యాపించి దెబ్బతిన్న పత్తి పంట

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ(వ్యవసాయం)
తెల్లబంగారంగా పిలుచుకునే పత్తి పంట రైతులకు భారంగా మారింది. వరుస ప్రకృతి వైపరీత్యాలతో పంట ఆనవాళ్లు లేకుండా పోయింది. దశాబ్దాలుగా పంట సాగుతో ఆటుపోట్లను ఎదుర్కొంటున్న రైతులు ఈఏడాదైనా కాలం కలిసి రాక పోదా అని ఆశపడ్డా చివరకు నిరాశే మిగిలింది. కనీసం పెట్టుబడులు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్రనైరాశ్యంలో మునిగిపోయారు. ఈ ఏడాది మంచివర్షాలు కురుస్తాయి అని వాతావరణశాఖ ప్రకటనతో పంటల సాగుకు ఢోకాలేదనే ఉత్సాహంతో రైతులు ముందుకుకదిలారు. వానాకాలం సీజన్ ఆరంభంలో కొంత మురిపించినా, కొద్దిరోజులకే తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఆ తర్వాత ఎడతెరిపి లేని వర్షాలతో చేతికొచ్చిన పంట చేజారింది. ఈ పరిస్థితుల్లో రైతులు నష్టాలపాలయ్యారు. పత్తి సాగులో నల్లగొండ జిల్లా మొదటిస్థానంలో ఉంది. ఈ ఏడాది జిల్లాలో 5,65,275 ఎకరాలు, యాదాద్రి భువనగిరి 1,13,133, సూర్యాపేటలో 80వేల ఎకరాలో పత్తి సాగైంది.

వర్షాభావ పరిస్థితులు

జూన్ మొదటివారంలో వర్షం కురవడంతో రైతులు పత్తి విత్తనాలు నాటుకున్నారు. ఆ నెల చివరివరకు చినుకు పడకపోవడంతో నీటి వనరులు లేని ప్రాంతాల్లో విత్తనాలు మొలక శాతం తగ్గిపోయాయి. నెల రోజుల తరువాత కురిసిన వర్షాలకు మరోసారి విత్తనాలు నాటుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తి సాధారణంగా 45-60 రోజుల మధ్య పూత,కాయ దశకు వస్తుంది.



వర్షాలకు నాని పోయిన పత్తి

ఇదే సమయంలో ఆశించిన స్థాయిలో వర్షాలు పడలేదు. దాంతో పంట నీటి ఎద్దడికి గురైంది. అదే సమయంలో రసం పీల్చే పురుగులు, ఆకుమాడు తెగులు వ్యాపించాయి. పోషక విలువల లోపంతో కొన్నిప్రాంతాల్లో మొక్కలు చాలావరకు గిడస బారిపోయాయి. ఒక్కోప్రాంతంలో కనీసం రెండు అడుగులు ఎత్తు పెరగలేదని వచ్చిన పూత, పిందెలు రాలిపోయి నష్టం వాటిల్లిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

అధిక వర్షాలతో నష్టం

పంట ప్రాథమిక దశలో వర్షాలు లేక తీవ్ర నీటిఎద్దడి ఏర్పడటం, ఆగస్టు మొదటివారం నుంచి అధిక వర్షపాతం నమోదుకావడంతో నీటి ప్రవాహనికి నేలలోని సారం కొట్టుకుపోయింది. లోతట్టు ప్రాంతాల్లోని పంటలో నీరు నిల్వ ఉండటంతో మొక్క ఎర్రబారి పోయి పోషకవిలువలు అందకపోవడంతో పూత, కాయ నిలబడలేదు. తెగుళ్ల వ్యాప్తి అధికమైందిసాధారణంగా పత్తిలో ఎకరానికి 8-10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. మొదటి దశలో 3-4 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. రెండు, మూడుసార్లకు కలిపి జనవరి నెల వరకు పత్తిని దఫాలు వారీగా తీస్తుంటారు. ఈసారి మాత్రం మొదటి దశలో 1-2 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చింది. కాయలోకి నీరు చేరి పత్తి కాస్త నల్లగా మారి నాణ్యత కోల్పోయింది. దాంతో మార్కెట్లో డిమాండ్ పడిపోయింది. పత్తి క్వింటాకు మద్దతు ధర రూ.8వేలు ఉండగా వర్షానికి తడవని పత్తికి రూ.5వేలు ధర పలుకుతోంది. ఇక తడిచిన పత్తికి రూ.2వేలకు కొనుగోలు చేసే వారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పంట దెబ్బతినడంతో రైతులు పూర్తిస్థాయిలో పంటపై ఆశలు కోల్పోయారు. చాలామంది రైతులు మూడు నెలలు ఉండాల్సిన పంటను ఇప్పటికే పూర్తిగా తొలగిస్తున్నారు. పత్తి సాగుతో పూర్తిగా నష్టపోయామని ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వాతావరణం, యాజమాన్య లోపాలతో నష్టం

పత్తి సాగు మొదట్లో రసం పీల్చేపురుగులు, ఆకుమాడు తెగులు ఆశించి పంటకు నష్టాన్ని కలిగించాయి. రైతులు కొంతమంది నకిలీ బయో మందులు అధికంగా పిచికారీ చేయడంతో తాత్కాలికంగా పురుగు నియంత్రణ జరిగినా మొక్కలోని రోగ నిరోధక శక్తి తగ్గింది. నేలలో తేమ లేక పంట ఆశించిన స్థాయిలో ఎదుగలేదు. రైతులు చాలామంది పంటకు పైపాటుగా అడుగుపిండి వేయడంతో కొంతమేర పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని మర్రిగూడెం, నాంపల్లి మండలాల్లో భూమి చదునుగా లేకపోవడంతో వర్షం నీరు నిలబడి మొక్కలు రెండుఅడుగులు పెరగలేదు. విపరీతమైన తెగుళ్లు ఆశించాయి. దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. అధిక వర్షాలతో పూత, పిందె రాలింది. గాలిలో తేమ అధికం కావడంతో పంటలు ఆశించిన స్థాయిలో లేవు. రైతులు ఒకే పంట విధానానికి స్వస్తి చెబితేనే ఆశించిన ఫలితాలు సాధించవచ్చు.

డాక్టర్ చంద్రశేఖర్, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్, నల్లగొండ జిల్లా

సాగర్ స్పిల్‌వేకు గుంతలు పడటం ఏంటీ?

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు గుండెకాయలాంటి స్పిల్‌వే మరమ్మతులు చేపట్టి రెండేళ్లు గడవక ముందే అప్పుడే గుంతలు పడటం ఏంటని సీడబ్ల్యూసీ డైరెక్టర్ ఆశీష్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్ రోహిత్ సింగ్ ప్రాజెక్టు అధికారులను ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా సోమవారం సాగర్‌కు చేరుకున్న వారు మంగళవారం ఉదయం సాగర్ ప్రధాన డ్యాం, గ్యాలరీలను, క్రస్ట్‌గేట్లను, స్పిల్‌వేను పరిశీలించారు. ఈ సందర్భంగా స్పిల్‌వేపై పడిన గుంతలను పరిశీలించి మరమ్మతులు చేసి ఎన్ని రోజులందని, అప్పుడే గుంతలు పడటం ఏంటని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్పిల్‌వేపై నివేదికలు తయారుచేసి తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. క్రస్ట్‌గేట్ల పనితీరు గురించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాలరీలను పరిశీలించారు. గ్యాలరీల్లో కాల్షియం పేరుకుపోవడంతో ఫ్లోరస్ హోల్స్ నుంచి నీటి ఊట(సీపేజ్) సరిపడా వస్తుందా లేదా అని ప్రాజెక్టు అధికారులను అడిగారు. గ్యాలరీల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం కుడి, ఎడమ కట్టలను(ఎర్త్ డ్యాం) పరిశీలించారు. రెండు కట్టల ద్వారా సీపేజ్ నీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణలో ఎటువంటి సమస్యలు ఉన్న తనకు తెలియజేయాలని సూచించారు. వారి వెంట ప్రాజెక్టు ఈఈ సీతారాం, డీఈలు అశోక్ ఆనంద్, అండాలు, ఏఈలు కృష్ణయ్య, సత్యనారాయణ, విజయ్‌కుమార్, శ్రీకాంత్, అశోక్, సుష్మ, స్వర్ణలత, సాయి తదితరులు ఉన్నారు.



సాగర్ ప్రధాన డ్యాంను పరిశీలిస్తున్న సీడబ్ల్యూసీ డైరెక్టర్ ఆశీష్‌కుమార్

బాలాజీనాయక్ బాధితులు అధైర్యపడొద్దు

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : అధిక వడ్డీకి బాలాజీనాయక్ చేతిలో మోసపోయిన బాధితులు అధైర్యపడవద్దని, న్యాయం చేస్తామని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. మూడు రోజులుగా బాలాజీనాయక్ బాధితులు వరుసగా ఫిర్యాదులు చేస్తుండడంతో మంగళవారం గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. బాధితులను ఒక్కొక్కరినీ పిలిచి ఎంతమొత్తం డబ్బులు ఇచ్చారని, బాలాజీనాయక్‌కు ఇచ్చారా లేదా ఏజెంట్లకు ఇచ్చారా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా బాలాజీనాయక్ ఎలా తెలుసు ఎవరి వల్ల పరిచయయ్యాడన్న వివరాలు తెలుసుకున్నారు. బాలాజీనాయక్‌కు సంబంధించిన ఆస్తుల వివరాలు తెలిస్తే తెలపాలని బాధతులను కోరారు. దీంతో బాధితులు తమ వద్ద ఉన్న పత్రాలను ఎస్పీకి అందజేశారు. సాయంత్రం వరకు బాధితుల సమస్యలు తెలుసుకున్న ఎస్పీ న్యాయం చేస్తామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు 250 పైచిలుకు బాలాజీనాయక్, అతని ఏజెంట్లపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. బాలాజీనాయక్ బినామీల గురించి వివరాలు సేకరిస్తున్నామని, త్వరలోనే అతడి ఆస్తులను గుర్తించి కోర్టులో సమర్పిస్తామన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ రమేష్, ఏఎస్పీ మౌనిక, సీఐలు ఉన్నారు.



గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పోలీసుల అదుపులో ఏజెంట్లు

కొండమల్లేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : అధికవడ్డీ ఆశ చూపి ప్రజలను మోసం చేసిన బాలాజీనాయక్, మధు ఏజెంట్లలో ఇద్దరిని కొండమల్లేపల్లి పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. సోమవారం అర్ధరాత్రి కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని దేవరకొండ రోడ్డులోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఐ అజ్మీరా రమేష్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వివరాలు వెల్లడించారు.

స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్లి వస్తూ దుర్మరణం



రాజు(ఫైల్)

అడ్డగూడూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్లి వస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంభం రాజు(29) భువనగిరిలో స్నేహితుడి అంత్యక్రియలకు హాజరై సోమవారం రాత్రి స్వగ్రామానికి వస్తున్నాడు. యాద్రాదిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామ శివారులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో తొర్రూరు-వలిగొండ రహదారిపై రాజు ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో కిందపడ్డారు. రాజు తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాజు కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుప్రతికి తరలించిన్నట్లు ఎస్ఐ తెలిపాడు. రాజుకు కూమారుడు, కుమార్తె ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. సీఐ బొడ్డుపల్లి భాస్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాచారం గ్రామశివారు ప్రాంతలో రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నీల నర్సింహులు మరో వ్యక్తి ద్విచక్రవాహనం మీద ఆలేరు వైపునకు వెళ్తున్నారు. అదే సమయంలో ఆలేరు వైపు నుంచి ఎదురుగా వచ్చిన ఇద్దరు ద్విచక్రవాహనం మీద వస్తూ ఢీకొనడంతో రోడ్డుపై పడ్డారు. ఈ క్రమంలోనే ఆలేరు వైపు నుంచి వెళ్తున్న వాహనం నీల నర్సింహులు ద్విచక్రవాహనం మీది నుంచి వెళ్లింది. దీంతో నర్సింహులు(48) అక్కడికక్కడే మృతి చెందగా నడల నర్సింహులు, మరో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి.

నర్సింహులు భార్య సిద్ధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రైవేట్ స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీలు

వేములపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి):స్కూల్ బస్సును రెండు లారీలు ఢీకొట్టిన ఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం జరిగింది. బస్సులో విద్యార్థులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని ఆదిత్య పాఠశాలకు చెందిన స్కూల్ బస్సును డ్రైవర్ పెదమాం గిరిబాబు రోజుమాదిరిగానే విద్యార్థులను తీసుకొచ్చేందుకు మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి బయలుదేరాడు. ఈక్రమంలో నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద యూటర్న్ తీసుకుంటుండగా అవతలివైపు వేములపల్లి నుంచి మిర్యాలగూడ వైపు లారీ వస్తుండడంతో గమనించి బస్సును నిలిపాడు. ఈ క్రమంలో బస్సు వెనుక వైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ ఒక్కసారిగా బస్సును వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో బస్సు ముందుకు వెళ్లింది. ఈ క్రమంలో వేములపల్లి నుంచి మిర్యాలగూడ వైపు వస్తున్న లారీని ముందు వైపు నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సుడ్రైవర్ గిరిబాబు క్యాబిన్‌లో చిక్కుకున్నాడు. లారీడ్రైవర్ ఆనంద్ నామ్‌దేవ్ మొలేకర్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు డ్రైవర్ గిరిబాబును క్యాబిన్ నుంచి బయటకుతీసి అనంతరం ఇద్దరు డ్రైవర్లను 108వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. దీంతో రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వేములపల్లి పోలీసులు బస్సు, లారీలను క్రేన్ల సహాయంతో పక్కకు తొలగించారు. బస్సును లారీలు ఢీకొట్టిన సమయంలో విద్యార్థులు ఎవరూ బస్సులో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్కూల్ బస్సు డ్రైవర్ గిరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.





దెబ్బతిన్న బస్సు, లారీ, క్షతగాత్రులు గిరిబాబు, నామ్‌దేవ్

విధుల్లో చేరిన పర్యాటక పోలీసులు

నార్కట్‌పల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పర్యాటక పోలీసులు మంగళవారం వారికి కేటాయించిన పర్యాటక, యాత్రా ప్రదేశాల వద్ద విధుల్లో చేరారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల నియామకపత్రాలు అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 మంది నూతనంగా నియామకాలు అందుకోగా వీరిలో 10 మంది కానిస్టేబుళ్లను నల్లగొండ జిల్లాకు కేటాయించారు. వీరంతా ఆర్మ్‌డ్ రిజర్వుడ్(ఏఆర్) కానిస్టేబుళ్ల పరిధిలోకి రానున్నారు. జిల్లాకు కేటాయించిన 10 మందిలో నలుగురు పీసీలు నాగార్జునసాగర్ బుద్ధవనం ప్రాజెక్టుకు, ముగ్గురు పీసీలు నార్కట్‌పల్లి మండలంలోని శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి, మరో ముగ్గురు నల్లగొండలోని ఛాయా సోమేశ్వరస్వామి ఆలయానికి కేటాయించారు. వీరిలో చెర్వుగట్టు దేవస్థానానికి కేటాయించబడిన పీసీలు ఎం.సాయి కుమార్, ఎం.అర్జున్, పీ.మౌనికలు మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఈవో సిరికొండ నవీన్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. యాత్రా స్థలానికి వచ్చే వీఐపీ ఇతర ప్రోటోకాల్ వ్యక్తుల దర్శనం వీడ్కోలు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునే విధులను నిర్వర్తించనున్నారు.

యువతి అదృశ్యంపై కేసునమోదు



బుస్సు రేణుక

చిట్యాల రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుండ్రాంపల్లికి చెందిన బుస్సు రేణుక(24) ఎమ్మెస్సీ పూర్తి చేసి నివాసంలోనే ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. నివాసంలోనే ఉన్న రేణుక ఈ నెల 4వ తేదీ సాయంత్రం 5:30గంటలకు ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లింది. నివాసంలో కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల వారి వద్దకు, స్నేహితుల వద్దకు వెళ్లి ఉంటుందని భావించారు. రాత్రయినా ఇంటికి చేరుకోకపోవడం, రేణుక సెల్‌ఫోన్ స్విచ్‌ఆఫ్ రావడంతో పాటు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. కుమార్తె కనిపించడంలేదని రేణుక తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్ నుంచి రూ.2 లక్షలు చోరీ

తిరుమలగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : బైక్ ముందు భాగంలో ఉంచిన సంచిలోంచి రూ.2.05 లక్షలు చోరీకి గురయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో సోమవారం సాయంత్రం జరిగింది. బాధితుడు మునిసిపల్ కేంద్రానికి చెందిన కందుకూరి రమేష్ అవసరాల కోసం బ్యాంక్‌లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రూ.205 లక్షలు తీసుకున్నాడు. ఆ డబ్బులను ఒక సంచిలో పెట్టుకుని బ్యాంకు నుంచి ఇంటికి బయలుదేరాడు. పనినిమిత్తం ఓ దుకాణం ముందు ద్విచక్రవాహనం పెట్టి వెళ్లి వచ్చేసరికి, డబ్బుసంచితో సహా దొంగలు పరారయ్యారు. సంచి కనిపించకపోవడంతో వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. దొంగలు బాధితుడిని బ్యాంకు నుంచి గమనించి ఉంటారని, పథకం ప్రకారం డబ్బులు దొంగిలించినట్లు భావిస్తున్నారు. ఇటీవల తిరుమలగిరిలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని, బస్సులోంచి దిగేప్పుడు, ఎక్కేప్పుడు సెల్‌ఫోన్లను కాజేసినట్లు, బుధవారం జరిగిన సంతలో కూడా పలువురి సెల్‌ఫోన్లు చోరీకి గురికాగా స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది.

చౌటుప్పల్‌లో పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే..

చౌటుప్పల్ రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో ఉన్న ఓ దుకాణంలో చోరీ జరిగింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ట్రేడర్స్ దుకాణంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డారు. గడ్డపారతో దుకాణ షట్టర్‌ను విరగొట్టి లోనికి ప్రవేశించాడు. కౌంటర్‌లోని రూ.20 వేల నగదును అపహరించాడు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. ముసుగు ధరించిన ఒక దొంగ అర్ధరాత్రి రెండు గంటలకు చోరీకి పాల్పడినట్లు సీసీ ఫుటేజ్‌లో నమోదైంది.

మర్రిగూడ ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు

నల్లగొండ క్రైం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మర్రిగూడ ఎస్ఐ తమపై అక్రమ కేసులు నమోదు చేశాడని దామరబీమనపల్లి గ్రామానికి చెందిన అచ్చిని సైదయ్యతో పాటు మరి కొంతమంది యువకులు మంగళవారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌కు ఫిర్యాదుచేశారు. దసరాపండుగ అనంతరం గ్రామంలో దుర్గామాత శోభాయాత్రలో ఎస్ఐ, కానిస్టేబుళ్లను తీసుకొని ఊరేగింపు వద్దకు వచ్చాడన్నారు. సౌండ్ బాక్స్ విషయంలో వాగ్వాదం చేశాడని తాము గ్రామంలో ఉండకూడదన్న ఉద్దేశంతో జైలుకు పంపిస్తాను, రౌడీషీట్ ఓపెన్ చేస్తానంటూ అక్రమ కేసులు పెట్టి బైండోవర్ చేస్తున్నాడన్నారు. తమ భవిష్యత్‌ను నాశనం చేయడం కోసం అక్రమ కేసులు నమోదు చేస్తున్నాడని ఆరోపించారు.

ట్రాక్టర్ ఢీకొని ఏడు గొర్రెలు మృతి

తిరుమలగిరి రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ట్రాక్టర్ ఢీకొని ఏడు గొర్రెలు మృతి చెందాయి. తొండ గ్రామానికి చెందిన చెన్నబోయిన ముత్తయ్య రోజూ మాదిరే తన గొర్రెలను మేపుకొని తిరిగి గ్రామంవైపు వస్తున్నాడు. మంగళవారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో తిరుమలగిరి నుంచి ఇసుకలోడుతో అతివేగంగా వస్తున్న ట్రాక్టర్ గొర్రెలమందలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా 10 గొర్రెలు తీవ్రగాయాలపాలయ్యాయి. సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని, పరిహారం ఇప్పించాలని బాధితుడు ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

అడ్డగూడూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక రామాలయం వీధిలోని ఒకరిని, చింతలబస్తీకి చెందిన తీపిరెడ్డి సోమిరెడ్డిని, దాసరి అంజయ్యను పిచ్చికుక్క తీవ్రంగా గాయపరిచింది. దీంతో కాలనీవాసులు పిచ్చికుక్క దాడులతో భయభ్రాంతులకు గురవుతున్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నేరేడుచర్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీ పరిధిలోని రామాపురంలో మంగళవారం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో శ్రీరాములు వెంకటేష్ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ కూలి పనులు చేసుకుంటున్న వెంకటేష్ అతడి భార్య గృహంలో లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురైంది. దీంతో సుమారు రూ. 1.50 లక్షల విలువగల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. దగ్ధమైన ఇంటిని ఆర్ఐ నర్సయ్య పరిశీలించారు. తమకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందించాలని బాధితులు కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నేరేడుచర్ల, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవీందర్ మంగళవారం తెలిపారు. సోమవారం రాత్రి జాన్‌పహాడ్ రోడ్డులో ధాన్యం కమీషన్ల ఆఫీసులో సోదా నిర్వహించగా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.20,940 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తుర్కపల్లి : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బద్ధతండాలో మంగళవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం స్థానికుల సమాచారం మేరకు గ్రామంలోని బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న స్థావరంపై సిబ్బందితో దాడి చేశారు. దాడిలో గుగులోతు వెంకటేష్, జూకంటి సురేష్, కోడూరి బాల్‌రాజును అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.నిందితుల నుంచి రూ.21,470ల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసు కుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

క్రిస్టియన్ శ్మశానవాటిక దారిపై ఉద్రిక్తత

నల్లగొండరూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో క్రిస్టియన్ శ్మశానవాటికకు దారి ఏర్పాటు రైతుల, క్రిస్టియన్ల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. స్థానికులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామశివారులోని సర్వే నెంబరు 130లోని 15 ఎకరాల భూమిని కొన్నేళ్లుగా రైతులు సేద్యం చేస్తున్నారు.అదే సర్వే నెంబరులోని పైభాగంలో మూడుఎకరాల భూమిని క్రిస్టియన్ మతస్తుల శ్మశానవాటికకు కేటాయించడంతో అక్కడి రైతులు ఆర్డీవో కోర్టును ఆశ్రయించారు.అయితే కొంతకాలంగా కొందరు క్రిస్టియన్లు పోలీసు, రెవెన్యూ అధికారులను తీసుకొని దారి ఏర్పాటుచేసే ప్రయత్నంలో ఉన్నారని గ్రామానికి చెందిన మారెడ్డి వెంకట్‌రెడ్డి, పోతరాజు పరమేష్, పెరిక రాములు, రెడ్డిమల్ల పరుశురాములు, భూరెడ్డి యాదమ్మ, మనిమద్దె లింగస్వామి, మనిమద్దె మల్లయ్యలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ పరుశురాం మాట్లాడుతూ కొంతపల్లి పరిధిలోని 130 సర్వే నెంబరులోని మూడుఎకరాల భూమిని రిజర్వ్ చేయాలని పంచాయతీ కార్యదర్శిని, ఆర్డీవోను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారని తెలిపారు. మంగళవారం ఆర్ఐ అక్తర్ అలీ, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్లు ఇద్దరు పోలీసులతో భూమిని హద్దులు పాతి రిజర్వ్‌చేసేందుకు వెళ్లగా ఎలాంటి ఆధారాలు లేజని, సాగేతర భూమిని మాది అంటూ కొంతమంది అడ్డుకున్నారని తెలిపారు. దీంతో తిరిగి వచ్చామన్నారు. కలెక్టర్ రిజర్వ్ చేయమన్నారే కానీ భూమిని క్రిస్టియన్లకు కాని ఇతరులకు గాని ఇవ్వడం లేదన్నారు. రైతులు మాట్లాడుతూ అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని కలెక్టర్ క్రిస్టియన్లకు భూమిని కేటాయించాలని ఇచ్చిన ఆర్డర్ కాపీ తమ వద్ద ఉందన్నారు. సర్వేనెంబరు 130కి సంబంధించిన కొత్త, పాతపాస్‌పుస్తకాలు తమవద్ద ఉన్నాయని, ఎక్కడికైనా తీసుకువస్తామన్నారు.



పోలీసులతో వాదిస్తున్న రైతులు

ధాన్యం అపహరిస్తున్న ఇరువురి అరెస్ట్

కేతేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్, చీకటిగూడెం గ్రామాల్లో జాతీయరహదారి వెంట రైతులు ఆరబోసిన ధాన్యాన్ని అపహరిస్తున్న ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సతీష్‌వర్మ తెలిపారు. అర్వపల్లి-నకిరేకల్ రహదారి వెంట ఉప్పలపహాడ్, చీకటిగూడెం గ్రామాల రైతులు బస్‌బేలు, బస్‌స్టాప్‌ల రహదారులపై ధాన్యం ఆరబోస్తుంటారు. రాత్రి వేళల్లో ఈ ధాన్యానికి రైతులు ఎవరూ కాపలా ఉండడంలేదని గమనించిన ఆగంతకులు ఆటోల్లో వచ్చి బస్తాలకొద్దీ ధాన్యం అపహరించుకుపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం తమ ధాన్యం అపహరణకు గురైందని చీకటిగూడెం గ్రామ రైతుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఇరువురి ఆచూకీ లభించిందని ఎస్ఐ తెలిపారు. వీరిపై నిఘా పెట్టగా ఆత్మకూరు(ఎస్) మండలంలోని గట్టికల్లు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ బచ్చలకూరి మహేష్, పెయింటింగ్ వర్కర్ గుర్రాల రమేష్‌లు కొంతకాలంగా దొంగతనాలకు అలవాటుపడినట్లు తెలిసిందన్నారు. రైతుల ధాన్యం అపహరించిన వీరివురు మంగళవారం మరోమారు దొంగతనానికి రాగా పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశామని ఆయన వివరించారు.



ధాన్యం చోరీకి ఆటోతో వచ్చిన దొంగ

'సింగారం' సమస్యలతో సతమతం



» తెలంగాణ సాధనకోసం కొట్లాడిన గ్రామం

» స్వరాష్ట్రంలోనూ తప్పనితప్పలు

మూడు జిల్లాల సరిహద్దు.. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని సింగారం ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గ్రామం. ఊరంతా తెలంగాణ సాధనకు జెండా పట్టి కదిలిన గ్రామం. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ కోసం పోటీజేసిన పార్టీలకు సర్పంచ్, వార్డు సభ్యులు,ఎంపీటీసీని అందించి ఎదుటి పార్టీలకు డిపాజిట్లు రాకుండా పోటీనిచ్చిన గ్రామం. అటువంటి గ్రామం నేడు సమస్యలతో కునారిల్లుతోంది. చిన్న గ్రామం కావడంతో పాటు ఎటువంటి ఆదాయ వనరులు లేని గ్రామమే కాకుండా అటవీ ప్రాంతానికి అనుకుని ఉంది. నిత్యం సమస్యలతో సతమవుతున్న గ్రామంపై 'ఆంధ్రజ్యోతి'కథనం

- (ఆంధ్రజ్యోతి,రాజాపేట)

రాజాపేట మండలంలోని సింగారం-వట్టిపల్లి రోడ్డు

మూడు జిల్లాల సరిహద్దు లోని రాజాపేట మండలం సింగారం గ్రామస్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో అటవీ జంతువులతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అడవి పందులు, కోతులతో పంటలను రక్షించుకోలేక పంటల సాగుకు స్వస్తి పలికి ఇతర వృత్తులకు మారుతున్నారు. కొంత మంది రైతులు ఉపాధి లేక పట్టణాలకు వలసలు పోతున్నారు. అంతే కాకుండా రైతులు ప్రధానంగా భూసమస్యలను ఎదుర్కొంటున్నారు. గ్రామంలో అధిక విస్తీర్ణంలో రైతులకు లావణి పట్టాలున్నాయి. గ్రామంలో 70శాతం మంది లావణి పట్టాలున్న రైతులే ఉన్నారు. ఏళ్ల తరబడి లావణి పట్టాలు కలిగి ఉన్న రైతులు ఎటువంటి ఇతర ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయి. గతంలో రుణాలు అందించిన బ్యాంకులు లావణి పట్టాలని తిరకాసు పెడుతూ రుణాలను ఇవ్వడంలేదు. అప్పు కోసం బయటి వ్యక్తులను ఆశ్రయించ వలసి వస్తోంది. లావణి పట్టాలు కావడంతో ఆపద, సమస్య వస్తే విక్రయించే పరిస్థితులు లేవు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి సమస్యలున్నాయి. గ్రామం నుంచి మల్లగూడెం, వట్టిపల్లి, కొత్తజాల, సాల్వాపూర్ మట్టి రోడ్లు గుంతల మయంగా మారాయి.

గ్రామం	సింగారం
మండలం	రాజాపేట
గ్రామ జనాభా	2092
పురుషులు	1024
స్త్రీలు	1068
గ్రామ ఓటర్లు	1512
పురుషులు	739
స్త్రీలు	773
అటవీ ప్రాంతం	337.37ఎకరాలు
ప్రభుత్వ భూమి	1137.36
మొత్తం విస్తీర్ణం	2317.1900
మొత్తం సర్వేనెంబర్లు	279

బావుల వద్దకు వెళ్లేందుకు దారేదీ?

వానాకాలంలో బురదమయంగా మారుతున్నాయి. వట్టిపల్లి మార్గంలో వ్యవసాయ బావులు అధికంగా ఉండటంతో కల్వర్టులు లేకపోవడంతో వర్షాలకు రెడ్డి చెరువు నుంచి ఉధృతంగా వరద నీరు పారుతుండటంతో రైతులు బావుల వద్దకు వెళ్లేందుకు నానా తంటాలు పడవలసి వస్తోంది. సాల్వాపూర్ నుంచి తిరిగి రావలసి వస్తోంది. గ్రామంలో అన్ని వార్డుల్లో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు లేకపోగా డ్రైనేజీ సమస్య ఉంది. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిధుల లేమితో అర్ధాంతరంగా నిలిచిపోయింది. గ్రామ పంచాయతీ భవనం, పల్లె దవఖాన భవనాలు అక్కడక్కడ నెర్రెలు బారి పోయాయి. సింగారం గ్రామం నుంచి నిత్యం కొమురవెళ్లి, యాదగిరిగుట్ట దేవస్థానాలకు భక్తులు, ప్రయాణికులు వాహనాల్లో వెళుతుంటారు. రాజాపేట నుంచి సింగారం శివారు వరకు బీటి రోడ్డుపై గుంతలు పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మూలమలుపుల వద్ద ఎటువంటి సూచిక బోర్డులు లేక పోవడంతో వాహనదారులు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అటవీ ప్రాంతానికి అనుకుని ఉన్న రెడ్డి చెరువు మరమ్మతులకు నోచుకోవడం లేదు. గ్రామంలోని సమస్యలను తీర్చాలని, కోతులు, అడవిపందులను నివారించి పంటలను కాపాడాలని పలుమార్లు గ్రామస్థులు అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. ఇప్పటికైనా సమస్యలను తీర్చాలని, రైతులకు ప్రభుత్వం లావాణి పట్టాలను పట్టాలుగా మార్చి అన్ని హక్కులను కల్పించాలని, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

మా గోడు వినండి



మా గ్రామంలో ఉన్న సమస్యలను, మా గోడును అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలకించాలి. లావణి పట్టాలతో ఇబ్బందులు పడుతున్నాం. లావణి పట్టాలను పట్టాలుగా మార్చి అన్ని హక్కులను కల్పించాలి. సింగారం నుంచి వట్టిపల్లి రోడ్డును పూర్తిచేస్తే జగదేవపూర్‌కు దూరం తగ్గుతుంది. రోడ్డుపై కల్వర్టులు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతూ చుట్టూ తిరిగి రావలసి వస్తోంది.

- గుర్రాల నరేష్, గ్రామస్థుడు, సింగారం

పట్టాలుగా మార్చండి



నేను వ్యవసాయంపై ఆధార పడి జీవిస్తున్నాను. నా భార్య కొద్ది కాలం క్రితం చనిపోయింది. కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాలుగు ఎకరాల భూమి ఉంది. లావణి పట్టాగా ఉంది. బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. లావణి పట్టాను పట్టాగా మార్చి ఇస్తే మాకు ఎంతో ప్రయోజనంగా ఉంటుంది.

- ఎంబ సిద్దులు, రైతు, సింగారం

అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయి..

గ్రామంలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. అడవిపందులు, కోతుల బెడద పరిష్కారానికి గ్రామ పెద్దలు, అధికారులతో చర్చిస్తున్నాం. వారి సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. మిగతా సమస్యలను పై అధికారులకు నివేదిస్తాం.

- రాజమహేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి, సింగారం



మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరంలో 5 నుంచి 9వ తరగతుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు ఫిబ్రవరి 23న నిర్వహించిన అర్హత పరీక్షకు హాజరైన, ఇప్పటివరకు ఏ గురుకుల పాఠశాలలో కూడా చేరని, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 5, 6, 7, 8 చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల విద్యార్థుల కుటుంబాల వార్షికాదాయం రూ.2 లక్షలు, గ్రామీణ విద్యార్థుల కుటుంబాల ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని, ప్రస్తుతం చదువుతున్న గురుకుల పాఠశాలల నుండి మరొక గురుకుల పాఠశాలలకు బదిలీలు అంగీకరించబోమని తెలిపారు. ఆసక్తి అర్హులైన విద్యార్థులు ఈనెల 15, 17వ తేదీలలో రెండు దఫాలుగా భువనగిరి హనుమాన్‌వాడలోని గురుకుల పాఠశాలకు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 లోపు సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ రోస్టర్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన అధికారులు



టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళిశాఖ జేడీ ఎన్‌వీ.రావు

చౌటుప్పల్ రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కును చేనేత జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్‌వీ.రావు మంగళవారం సందర్శించారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్ బ్లాక్ , స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కె.కృష్ణమూర్తి తయారు చేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగ్గాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కండువాలను టీజీఎస్‌సీవో ద్వారా తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కండువాలను పరిశీలించారు. టెక్స్‌టైల్స్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐఐహెచ్‌టీ సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారుల కో ప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడీ శ్రీనివాస్ రావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడులు



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న కేవీకే ఇన్‌చార్జి నరేష్

గరిడేపల్లి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించి అధిక దిగుబడులను పొందాలని కేవీకే ప్రోగ్రాం ఇన్‌చార్జ్, సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా అటారి హైద్రాబాద్ వారి సహకారంతో గిరిజన కులాలకు చెందిన రైతులకు వేరుశనగ, కూరగాయల పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రైతులు రసాయన ఎరువులపై పెట్టే పెట్టుబడులను తగ్గించి, నాణ్యమైన దిగుబడులను పొందాలని ఆయన సూచించారు. మిరప పంటలో ఆశించిన నల్లతామర పురుగుతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. తక్కువ ఖర్చుతో జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా వాటిని నివారించవచ్చని తెలిపారు. మిరప పంటలో వంగడాల లక్షణాలను వివరించారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా కీలక ఉత్పత్తులైన మిరప, టమాట, వంగనారు, సోలార్ లైట్‌ట్రాప్, జిగురు అట్టలు, వేపనూనె, పీపీఈ కిట్లు వారికి అందించారు. కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్.నరేష్, డి.ఆదర్శ్ ఏ.కిరణ్, షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ముగిసిన అండర్-17 వాలీబాల్ పోటీలు

● బాలుర విజేత యాదాద్రి భువనగిరి ●బాలికల విజేత సూర్యాపేట

భువనగిరి టౌన్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్థాయి 69వ బాలబాలికల అండర్ - 17 వాలీబాల్ పోటీలు మంగళవారం భువనగిరిలో ముగిశాయి. బాలుర విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా విజేతగా నిలవగా, సూర్యాపేట జిల్లా ద్వితీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో సూర్యాపేట జిల్లా విజేతగా నిలవగా యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. రెండు విభాగాలలోనూ నల్లగొండ జిల్లా జట్టు మూడవ స్థానంతోనే సరిపుచ్చుకుంది. విజేతలకు డీఈవో కే సత్యనారాయణ ట్రోఫీలు అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ చూపి ఉమ్మడి జిల్లాకు గుర్తింపు తేవాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, పీఈటీలు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా జట్ల ఎంపిక

నల్లగొండ స్పోర్ట్స్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో అండర్- 14, 17విభాగాల్లో నిబాలికల ఖోఖో, అథ్లెటిక్ క్రీడా జట్లు ఎంపిక పోటీలు జరిగాయి. నల్లగొండ మునిసిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ముఖ్యఅతిధిగా హాజరై క్రీడా జట్ల ఎంపిక పోటీలను ప్రారంభించారు. నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో నుంచి ఖోఖో, అథ్లెటిక్ బాలికల జట్లు హాజరై పోటీ పడ్డాయి. పలు జట్లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాయి. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడా జట్లను విజేతలుగా ప్రకటించి జ్ఞాపికలు, ప్రసంశ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల్, వ్యాయామ ఉపాధ్యాయులు శోభారాణి, జయరాజు, రాజశేఖర్‌రెడ్డి, జంగయ్య, జ్యోతి, శ్రీదేవి, యుగందర్‌రెడ్డి, కవిత, గఫార్, పుల్లయ్య, మురళి, సురేందర్ రెడ్డి, బ్రహ్మయ్య, విజయ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చేప చర్మంతో దూడ చర్మానికి గ్రాఫ్టింగ్ వైద్యం

● జిల్లాలో పశువుల్లో తొలి చర్మ గ్రాఫ్టింగ్



దూడకు గ్రాఫ్టింగ్ చేస్తున్న వైద్యులు

కోదాడ రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్సతో దూడ చర్మం పునర్నిర్మాణం చేసినట్లు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య తెలిపారు. పట్టణంలో పశువుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న తిరుమల వెంకయ్యకు చెందిన ఓ దూడ ప్రమాదవశాత్తు కాలి ఎముక విరిగి, చర్మం కండ పీక్కుపోయింది. దీంతో వైద్యం కోసం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా, పరీక్షించినట్లు చెప్పారు. విరిగిన ఎముకపోయిన మాంసం కండరాలు, చర్మం అప్పటికే మట్టికొట్టుకుపోయిన గాయం సెప్టిక్ అవ్వడంతో ముందుగా ఇన్‌ఫెక్షన్ వాపు తగ్గడానికి గత పదిహేను రోజులుగా వైద్యం చేసి మంగళవారం వాపు, ఇన్‌ఫెక్షన్ తగ్గాక చేప చర్మం గ్రాఫ్టింగ్ ద్వారా వైద్యం చేసినట్లు వివరించారు. ఇందుకోసం అనుకూలమైన తిలాపియా (పాంప్లెట్) రకానికి చెందిన చేపల చర్మం తెప్పించి దానిని శుభ్రపర్చి, నార్మల్ సెలైన్‌లో 8 గంటలు నానబెట్టి ఆ తరువాత జెంటామైసిన్ యాంటీబయాటిక్ ద్రావణంలో 8 గంటలు నానబెట్టి శుభ్రపర్చినట్లు తెలిపారు. ఆ తరువాత ఒక రోజంతా డీప్ ఫ్రిడ్జ్‌లో గడ్డకట్టించి కాలిగాయానికి పోయిన చర్మం స్థానంలో ఏర్పాటు చేసి చికిత్స చేశామన్నారు. చర్మం గ్రాఫ్టింగ్ ద్వారా తన దూడ కాలిగాయం పూర్తిగా తగ్గే అవకాశం ఉండడంతో యజమాని సంతోషం వ్యక్తం చేశారు. తొలిసారిగా చేపచర్మం దూడ చర్మానికి గ్రాఫ్టింగ్ చేసే ప్రక్రియను వైద్యశాలలో ఉన్న యజమానులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రకళ, అఖిల్, సాగర్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన



సీఎం రేవంత్‌రెడ్డితో విప్ అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరి (కలెక్టరేట్), అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు కార్యకర్తలందరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేమన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనుల ప్రగతి, సంక్షేమ పథకాల అమలును ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఉన్నారు.

బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలి



మాట్లాడుతున్న న్యాయవాది వెంకట్‌రెడ్డి

రామన్నపేట, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్‌రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం అన్నారు. అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను సందర్శించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం మహిళల రక్షణ సంరక్షణ విద్య వైద్యం సమాన హక్కులు, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించారు. చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగమణి, రాఘవేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

4 గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల



సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 589.80 అడుగులుగా (311.4474టీఎంసీలు) ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,040 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 6,791 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,698 క్యూసెక్కుల నీటిని, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1,200 క్యూసెక్కుల నీటిని, నాలుగు గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 32,316 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 84,045 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి 84,045 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి వరద కాల్వకు నీటి విడుదల నిలిపివేశారు.

మూసీకి మళ్లీ పెరిగిన వరద

కేతేపల్లి: మూసీ ప్రాజెక్టుకు మంగళవారం మరోసారి ఇన్‌ఫ్లో పెరిగింది. హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో రోజుల తరబడి విస్తారంగా కురిసిన వర్షాలకు నిండిన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల గేట్లు ఎత్తడంతో పది రోజుల క్రితం ఉగ్రరూపం దాల్చిన మూసీ క్రమంగా శాంతిస్తూ వచ్చింది. గత ఆది, సోమవారాల్లో ప్రాజెక్టు ఇన్‌ఫ్లో సాధారణ స్థితికి చేరింది. దీంతో ప్రాజెక్టు అధికారులు వారం, పది రోజులుగా ఎత్తి ఉంచిన ఒక్కో క్రస్టుగేటును క్రమంగా మూసి వేస్తూ నీటిమట్టాన్ని 645అడుగుల గరిష్ఠ స్థాయికి చేర్చుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి నుంచి ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో వాగులు పొంగిపొర్లి మూసీకి వచ్చే ఇన్‌ఫ్లోలో పెరుగుదల చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రానికి 1711.21క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతూ వచ్చి మంగళవారం సాయంత్రానికి 8598.55క్యూసెక్కులుగా నమోదైంది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 644.28అడుగులు(4.27టీఎంసీలు)గా ఉంది.

ధాన్యం కొనుగోలు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న నాయకులు

భువనగిరి రూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్నాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి సాదునేని రవీందర్ డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని హన్మాపురం, తుక్కాపురం, సిరివేణికుంట, ఎర్రంబెల్లి గ్రామాల్లో మంగళవారం ధాన్యం రాసులను పరిశీలించారు. ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి వారం రోజులు అయినప్పటికి కొనుగోలు ప్రారంభించకపోవడం ప్రభుత్వానికి సరికాదన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పోకల యాదగిరి, కుమారస్వామి, అంజిరెడ్డి, చంద్రభానునాయక్ తదితరులు ఉన్నారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు



యాదగిరిగుట్ట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయ స్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సిందూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.11,32,908 ఆదాయం సమకూరినట్లు ఇన్‌చార్జి ఈవో గుగులోతు రవినాయక్ తెలిపారు.

కార్తీక వ్రతాలకు సిద్ధం చేయాలి



సూచనలు చేస్తున్న ఇన్‌చార్జి ఈవో

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో కార్తీక మాసంలో భక్తులు జరిపించే సత్యదేవుడి వ్రతాల నిర్వాహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆలయ ఇన్‌చార్జి ఈవో గుగులోతు రవినాయక్ అధికారులను ఆదేశించారు. యాదగిరికొండ కింద ఆధ్యాత్మికవాడలో వ్రత మండపాలను పరిశీలించిన ఈవో ప్రధాన కార్యాల యంలో మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 22 నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో నిత్యం నిర్వహించే నాలుగు బ్యాచులకు బదులు ప్రత్యేకంగా 6 (ఉదయం 7,9,11 గంటలు, మధ్యాహ్నం 1, 3 గంటలు సాయంత్రం 5 గంటలు) బ్యాచుల్లో వ్రతాలు రొటేషన్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు వివరించారు. వచ్చే నెల 5 కార్తీక పౌర్ణమి రోజున మాత్రం ఉదయం 5 నుంచి సాయంత్రం 7 గంటల వరకు 8 (ఉదయం 5,7,9,11 గంటలు, మధ్యాహ్నం 1,3గంటలు, సాయంత్రం 5,7గంటలు) బ్యాచులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. పాతగుట్ట అనుబంధ ఆలయంలో నిత్యం 3 బ్యాచుల్లో నిర్వహించే వ్రతాలను కార్తీక మాసంలో 4 (ఉదయం 9,11 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు, సాయంత్రం 4 గంటలు) బ్యాచులు, ఈ నెల 5 కార్తీక పౌర్ణమీ రోజున మాత్రం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 6 (ఉదయం 7,9,11 గంటలు, మధ్యాహ్నం 1,3 గంటలు, సాయంత్రం 5 గంటలు) బ్యాచులు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. కార్తీక పౌర్ణమి రోజున ప్రధా నాలయం, శివాలయాల్లో సాయంత్రం 6.30 గంటలకు ఆకాశదీపారాధన, ప్రతి శని, ఆదివారం, కార్తీక పౌర్ణమీ రోజున అదనంగా వెయ్యి మందికి అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమాల్లో ఇన్‌చార్జీ డీఈవో (ఏఈవో) జూశెట్టి క్రిష్ణ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, గజ్వేల్లి రఘు, శంకర్‌నాయక్, సివిల్ విభాగం ఈఈ జిల్లెల దయాకర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఈఈ ఊడెపు వెంకటరామరావు ఉన్నారు.

నెలనెలా వేతనాలు ఇవ్వాలి

శాలిగౌరారం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులకు నెలనెలా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 1111మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు పనిచేస్తున్నారని, సెప్టెంబరు నెల జీతాలు ఇంత వరకు ఇవ్వక పోవడంతో దసరా, దీపావళీ పండుగలకు పస్తులుండే పరిస్థితి నెలకొందన్నారు.

నేటినుంచి గాలికుంటు వ్యాధి టీకాలు

శాలిగౌరారం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాల్లో నేటి నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయనున్నట్లు శాలిగౌరారం మండల పశు వైద్యాధికారి బి. శరణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పశు పెంపకదార్లు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

గ్రామపంచాయతీలో డీఎల్‌పీవో విచారణ


విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు

నార్కట్‌పల్లి, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్, డీపీవోల ఆదేశాల మేరకు నల్లగొండ డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు మంగళవారం విచారణ చేశారు. చేయని పనులు చేసినట్లు, వీధిలైట్లు వేసినట్లు, రోడ్లపై మట్టిని పోసినట్లు రికార్డుల్లో నమోదు చేసి గ్రామ పంచాయతీ నిధులను పెద్ద మొత్తంలో దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఇదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు వాడపల్లి నవీన్ ఇటీవల కలెక్టర్‌కు 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ సూచనల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన డీఎల్‌పీవో రికార్డులను పరిశీలించారు. విచారణ నివేదికను డీపీవోకు సమర్పించనున్నారు. కాగా మరికొన్ని అంశాలపై ఆరోపణలు, ఫిర్యాదులకు సంబంధించిన రికార్డులు ఆడిట్ కార్యాలయంలో ఉన్నందున మరోసారి పరిశీలిస్తామని చెప్పారని నవీన్ తెలిపారు. ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న ఉన్నారు.

కట్టంగూరు ఎఫ్‌పీవో అభివృద్ధి చెందాలి

కట్టంగూరు, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కట్టంగూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ శ్రీకృపాశంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల జీపీ పరిధి గంగాదేవిగూడెంలో గల ఎఫ్‌పీవో కార్యాలయంలో ఇఫ్కో ఎరువుల దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరుతడి పంటలతో రైతులకు ఆదాయం పెంచడం, పెట్టుబడి ఖర్చు తగ్గించడం, వ్యవసాయ యాంత్రీకరణలో కట్టంగూరు ఎఫ్‌పీవోను రాష్ట్రంలో ప్రథమ స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ వెంకటేష్, ఎఫ్‌పీఏ అడ్వయిజర్ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, నాబార్డు మేనేజర్ రవీంద్రనాయక్, సీఈవో రమేష్, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు అంజయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



కనగల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలను జరిపించి చీరసారె ఒడిబియ్యం సమర్పించుకున్నారు. ఆలయ ముఖ్య అర్చకులు మల్లాచారి ఆధ్వర్యంలో ఉదయం అర్చకస్వాములు దామోదర్‌రావ్, ఉమామహేష్‌రావ్ అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

నార్కట్‌పల్లి: మండలకేంద్రంలోని స్ఫూర్తి కళాశాల సమీపంలో ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని దర్శించుకుని పలువురు భక్తులు బోనాలు సమర్పించారు. మంగళవారం కావడంతో రేణు కా ఎల్లమ్మ అమ్మవారి ప్రతిమను నిమ్మకాయల దండవేసి అర్చించారు.

అస్తవ్యస్త డ్రైనేజీ.. ప్రజల అవస్థ

● ఇళ్లల్లోకి చేరుతున్న వర్షపు నీరు ● చిట్యాల 8వ వార్డు ప్రజల ఇబ్బంది ● శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకోలు


దుకాణాల్లో చేరిన వర్షపు నీరు

చిట్యాల, అక్టోబరు 14,(ఆంధ్రజ్యోతి): అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలు అవస్థ పడుతున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారీ వర్షపునీరు ఇళ్లలోకి, షాపుల్లోకి వస్తుండ డంతో నష్టపోయి ఇబ్బంది పడుతున్నారు. చిట్యాల మున్సిపాలీటీలోని 8వ వార్డు మిల్క్‌సెంటర్ పక్క నుంచి సిక్కుల ఇళ్ల వరకు సుమారు 25దుకాణాలు, కొన్ని ఇళ్లు ఉన్నాయి. భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారీ షాపుల్లోకి, ఇళ్లలోకి వర్షపునీరు చేరుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు వర్షపునీరు సర్వీస్‌రోడ్డుపై నుంచి కూడా ప్రవహిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్ల మధ్యలోకి వర్షపునీరు చేరింది. షాపుల్లోకి కూడా నీరు చేరి వస్తువులు తడిసిపోయాయి. ఫంక్షన్‌హాల్ పూర్తిగా నీటితో నిండిపోయింది. మునిసిపల్ అధికారులు కాల్వ తవ్వి నీరు తొలగించే ప్రయత్నంచేసినా పూర్తిగా సమస్య పరిష్కారం కాలేదు. శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.


నిలిచిన వర్షపు నీరు

శాశ్వత పరిష్కారం చూపాలి



వర్షపు నీరు వెళ్లడానికి శాశ్వత పరిష్కారం చూపాలి. వర్షపు నీరు వచ్చిన ప్రతిసారీ షాపులోకి నీరు చేరడం వలన నష్టపోతున్నామన్నారు. మునిసిపల్ అధికారులు తాత్కలికంగా నీరు తొలగించడానికి ప్రయత్నించినప్పటికీ నీరు పోవడం లేదు.

● వేలుపల్లి వెంకటేశ్వర్లు, స్థానికుడు

నీరు తొలగిస్తున్నాం



వర్షపు నీరు తొలగించడానికి ఎక్సకవేటర్ సాయంతో కాల్వ తవ్వం. నీళ్ల నెమ్మదిగా వెళ్తున్నాయి. శాశ్వత పరిష్కారం కోసం పరిశీలించి డ్రైనేజీ కోసం ప్రతిపాదనలు పంపుతాం

● దండు శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్

రైతులకు ఇబ్బందులు కలగొద్దు: ఎమ్మెల్యే


చిట్యాల: ఆరెగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాలరూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరిధాన్యాన్ని ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెంలో వెలిమినేడులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు కొనుగోలు కేంద్రాల్లో వారి గోనె సంచులకు ప్రత్యేకంగా నంబర్లను వేయాలని సిబ్బందికి సూచించామని దాని ద్వారా రైతులు విక్రయించిన ధాన్యం ఎగుమతయ్యాక మిల్లుల్లో దిగుమతి జరిగే సమయంలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో, మిల్లర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అధికారులు మిల్లర్లతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ఇస్తామని ప్రకటించారన్నారు. కష్టపడి సాగుచేసిన ధాన్యాన్ని మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవొద్దని ధాన్యం కొనగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో రైతు ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చిన్నకాపర్తి శివారులో చెరువు అలుగును ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు.

కట్టంగూరు: వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని అయిటిపాముల రైతు వేదికలో జాతీయ నూనె గింజలు ఉత్పత్తి ప్రోత్సాహక పథకం(ఎన్ఎంఈవో) కింద 100శాతం సబ్సిడీపై వచ్చిన వేరుశనగ విత్తనాలను అయిటిపాముల క్లస్టర్ పరిధిలోని ఎఫ్‌పీవో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపలి సాగర్, మాజీ సర్పంచ్ బెజవాడ సైదులు, పెద్ది సుక్కయ్య, మాజీ ఉపసర్పంచ్ ముత్యాల లింగయ్య, నకిరేకల్ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల, ఎడీఏ ఎండీ. జానిమియా, తహసీల్దార్ పుష్పలత, ఏవో గిరిప్రసాద్, ఏఈవో రమణ, పరుశరాం, ఎఫ్‌పీవో ఛైర్మన్ సైదమ్మ తదితరులు ఉన్నారు.

కొబ్బరికాయల విక్రయ వేలం జరిగేనా?

నార్కట్‌పల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఏడాది కాలపరిమితికి గాను కొబ్బరి కాయల విక్రయం కోసం బుధవారం నిర్వహించ తలపెట్టిన బహిరంగ వేలంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నిధుల దుర్వినియోగంపై విచారణ నిమిత్తం వచ్చిన డీఎల్‌పీవోతో కొందరు గ్రామస్థులు కొబ్బరికాయల విక్రయ బహిరంగ వేలం నిర్వహణపై అభ్యంతరం చెప్పినట్లు తెలిసింది. అక్టోబరు 15 నాటికి గతేడాది వేలం హక్కు పొందిన కాంట్రాక్టర్ కాలపరిమితి తీరిపోతుండడంతో మరో ఏడాది కోసం బహిరంగవేలం నిర్వహించాలని పంచాయతీ అధికారులు నిర్ణయించారు. వాస్తవానికి పది రోజుల క్రితమే బహిరంగ వేలం నిర్వహించేందుకు కరపత్రాలు ముద్రించి సన్నాహాలు చేసిన సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. దీంతో తక్షణమే ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి రావడంతో వేలం నిర్వహణ ఆగిపోయింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో దాఖలైన పిటీషన్లపై విచారణ నిర్వహించిన అనంతరం జీవో 9ను హైకోర్టు కొట్టేసింది. దీంతో స్థానిక ఎన్నికలు వాయిదా పడడంతో ఎంసీసీ కూడా ఎత్తివేశారు. ఈ నెల 15వ తేదీ నాటితో కొబ్బరికాయల వేలం హక్కు కాలపరిమితి ముగియనుండటంతో ఇదే రోజున గ్రామ పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్నపేరిట కరపత్రం విడుదలైంది.

నాలుగురోజులే గడువు

(5వ పేజీ తరువాయి)

ఫీజు కొనసాగింది. అప్పుడే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఆ ఎక్సైజ్ సంవత్సరం పరిధిలోకి వస్తాయనే అంచనా ఉండటం, అంతకుమునుపే జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో భారీగా మద్యం విక్రయాలు నమోదవడం వంటి కారణాలతో ఆ ఏడాది టెండర్ల గిరాకీ భారీగా కొనసాగిందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. గతంలో మొత్తం 155 దుకాణాలకు 7,057 దరఖాస్తులు రాగా, రూ.141.114 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి దరఖాస్తు ఫీజుల రూపంలో సమకూరడం రికార్డుగా నమోదైంది.

నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలి

మునుగోడు నియోజకవర్గంలో ఈసారి మద్యం విచ్చలవిడి అమ్మకాలను ప్రోత్సహించేదిలేదని, బెల్ట్‌దుకాణాలు, పర్మిట్ రూములు నడవనిచ్చేది లేదని, మద్యం దుకాణాలు సైతం సాయంత్రం 4 నుంచి 10గంటల లోపే నిర్వహించాలని సూచించడంతో పాటు, నియోజకవర్గంలోని దుకాణాలకు ఇతర ప్రాంతాల వారు టెండర్లు వేసి ఇబ్బందులు పడవద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్వయంగా హెచ్చరిస్తుండడంతో కలకలం రేగింది. మంగళవారం ఈ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇక్కడ అమలు చేయాల్సిన మార్పులపై ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం సైతం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పష్టమైన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు మద్యం దుకాణాలకు ఎవరైనా నిరభ్యంతరంగా దరఖాస్తు చేయాలని సూచించారు. ఎవరి ఒత్తిడి లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా స్వయంగా దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. ఎవరైనా సిండికేట్‌గా మారి దరఖాస్తులు తక్కువగా రావడానికి కారణమయ్యారని తేలితే ఆ దుకాణాలకు రీనోటీపై చేసి మళ్లీ దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని సైతం ప్రకటించారు. మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఉదయం 10 నుంచి రాత్రి 10గంటల వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు జిల్లా కేంద్రం రామగిరిలో ఉన్న జిల్లా ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో, కేంద్రీయవిద్యాలయ సమీపంలోని ఎక్సైజ్‌స్టేషన్ వద్ద, హైదరాబాద్‌లోని నాంపల్లి ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయం వద్ద దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ నాలుగురోజుల్లో ఆశించిన రీతిలో దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశాభావంతో ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంఈవో అంబటి అంజయ్య అన్నారు. మంగళవారం కట్టంగూరు హైస్కూల్‌లో మహిళ, శిశుసంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పోషణ అభియాన్, ఆరోగ్య పరీక్షలు, బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శారదారాణి, పద్మావతి, వైద్యాధికారి ప్రియాంక, రాంరెడ్డి, ఫార్మసిస్ట్ విజయ్ కుమార్, ఏఎన్ఎం ఉదయ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, బిక్షమయ్య, సైదమ్మ, శోభారాణి, సంధ్య, వాణి, హసీనా ఉన్నారు.

మునుగోడు: ప్రజలు సంపూర్ణ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ఏపీడీవో దేప వెంకటమ్మ అన్నారు. మునుగోడులోని అంగన్‌వాడీ కేంద్రంలోని అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో శివేష, వసంత, లక్ష్మి, పద్మ, వినోద పాల్గొన్నారు.

మునుగోడు రూరల్: మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఐసీడీఎస్ కోఆర్డినేటర్ రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసు, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, శంకరమ్మ, మహిళా సంఘం అధ్యక్షులు మహేశ్వరి, లింగస్వామి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: చిన్నారులు..పిల్లలను మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని ఐసీడీఎస్ నకిరేకల్ ప్రాజెక్టు సీడీపీవో అస్రా అంజుమ్ అన్నారు. పోషణ మాసం, అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని బీ.వెల్లెంల అంగన్‌వాడీ, ప్రైమరీ, జడ్పీహెచ్‌ఎస్‌లలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాట్లాడారు. ఎదిగే పిల్లలు గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. సమతుల ఆహారంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరేశ్ కుమార్, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రదం, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు మౌనిక, సుకన్య పాల్గొన్నారు.

చండూరు రూరల్: గర్భిణీ స్త్రీలకు, మహిళలకు, ఆడపిల్లలకు, చిన్నపిల్లలకు చిరుధాన్యాలతో అధిక పోషకాలు లభిస్థాయని సిడిపివో లావణ్య కుమారి అన్నారు. మంగళవారం మండల పరిదిలోని బోడంగిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం పై పోటీ పరీక్ష నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, ఇన్‌చార్జి హెచ్‌ఎం శంకర్‌రెడ్డి, మంచికంటి ట్రస్ట్ ఛైర్మన్ వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్లు వనజాత, షబానా, ఆశ వర్కర్ రాజేశ్వరి, పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ రంజిత్‌కుమార్

నకిరేకల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్ అన్నారు. పీఎం సురక్ష యోజన బీమా పథకంపై మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రోజు వారిగా మునిసిపాలిటీ పరిధిలో రహదారులపై వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ రూ.20 చెల్లించి రెండు లక్షల బీమా రక్షణ పొందవచ్చన్నారు. 18సంవత్సరాల నుంచి 70సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారు బ్యాంక్ ఖాతా ఉన్నవారు ప్రతిఒక్కరూ సురక్ష బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ అబ్దుల్ రహీం, ఏఈ గౌతమ్‌రాజు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్‌లో పోలింగ్

చిట్యాలరూరల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎలికట్టె జడ్పీ హెచ్ఎస్‌లో పాఠశాల లీడర్‌ని ఎన్నుకునేందుకు మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎన్నిక నిర్వహించారు. ముగ్గురు విద్యార్థులు బరిలో నిలిచారు. మొత్తం 54ఓట్లు పోలయ్యాయి. అక్షితకు 27ఓట్లు, రాంచరణ్‌కు 19ఓట్లు, పల్లవికి 7ఓట్లు వచ్చాయి. అక్షితను హెచ్ఎం నర్సింహ, ఉపాధ్యాయులు రాంభూపాల్, పి. వెంంకన్న, రామ్మోహన్, డి. వెంకన్న, దదుర్గయ్య, పి. వెంకన్న తదితరులు అభినందించారు.

కుమ్మరి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక


కుమ్మరి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు

కనగల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కుమ్మరి సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘం జిల్లా కన్వీనర్‌గా రాధారపు బిక్షపతి, కోకన్వీనర్‌గా గంగాధరి వెంక టేశ్వర్లు, మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా ఎగిరిశెట్టి అనిత, నల్లగొండ, నకిరెకల్, మునుగోడు ఇన్‌చార్జులుగా శ్యాంప్రసాద్, వెంకన్న, సిలివేరు సత్తయ్య ఎన్నికయ్యారు.

డీసీసీ అధ్యక్ష పదవికి ఆరు దరఖాస్తులు

నకిరేకల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్ష పదవి కోసం నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఆరుగురు కాంగ్రెస్ నేతలు దరఖాస్తు చేసుకున్నారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం నకిరేకల్‌లో సోమవారం జరిగిన కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశంలో ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి విశ్వరాజన్ మహంతి, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. టీపీసీసీ ఆరు గ్యారెంటీల కమిటీ సభ్యుడు, నకిరేకల్ మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్, టీపీసీసీ కార్యదర్శి ద్రైద రవీందర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, పోకల దాసు విశ్వరాజన్ మహంతికి దరఖాస్తులు అందజేశారు.

ఎల్‌వోసీ అందజేసిన మంత్రి కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పోకల శ్రవణ్‌కుమార్‌కు అత్యవసర వైద్య చికిత్స కోసం రూ.2.50లక్షల ఎల్‌వోసీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లో తనను కలిసిన కుటుంబ సభ్యులకు అందజేశారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

చిట్యాల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో చేసిన బీసీ డిక్లరేషన్ ప్రకారం వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. మంగళవారం చిట్యాలలో రజక వృత్తిదారుల సంఘం మండల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు రిజర్వేషన్లలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. రజకులపై కులవివక్షను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. రజక వృత్తిదారులకు 50 ఏళ్లకు పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, పట్టణ రజకవృత్తిదారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, అమరోజు రాములు, పాలమాకుల అర్జున్, సైదులు, నలపరాజు శేఖర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గట్టుప్పల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ కుటుంబాన్ని మంగళవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా విభాగం ప్రెసిడెంట్ గుంటక రూప సదాశివ్ పరామర్శించారు. యాదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నకోట్ల సప్నారాజ్, నోముల రేఖ, మదూర్ శశికళ, ఆడెపు శాంతి, గుర్రం శ్రవణ్ కుమార్, ఎల్.బి. నగర్ పద్మశాలి సంఘం సర్కిల్ మీడియా కన్వీనర్ ఏలె మహేష్ నేత తదితరులున్నారు.

గరిష్ఠం 29.5
కనిష్ఠం 21.4

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	589.80 (311.4474)	84,045	84,045
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.28 (4.27)	8,598.55	8,969.37
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	172.833 (42.4733)	74,590	81,966

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.220



మద్యం దుకాణాల టెండర్ల దాఖలుకు ఇంకా నాలుగురోజులే గడువు మిగిలింది. ఇప్పటివరకు జిల్లాలో 154 దుకాణాలకు గాను 98 దుకాణాలకు సంబంధించి 329 టెండర్లు దాఖలయ్యాయి. రానున్న నాలుగు రోజుల్లో లక్ష్యం మేర దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్‌శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

మద్యం టెండర్లకు 4 రోజులే గడువు

- ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు 329
- వచ్చే నాలుగు రోజుల్లో భారీగా వస్తాయని ఆశాభావం
- మునుగోడు ఎమ్మెల్యే షరతులతో కలకలం
- ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం దుకాణాలు

ప్రభుత్వ నూతన మద్యం పాలసీ మేరకు 2025-27 ఎక్సైజ్ సంవత్సరంలో (2025 డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు) టెండర్ దక్కించుకున్న దరఖాస్తుదారులు వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుంది. మద్యం టెండర్లకు రెండేళ్ల క్రితం జిల్లా నుంచే భారీగా దరఖాస్తులు రాగా, ఈ దఫా ఆ వాతావరణం కనిపించడం లేదు. దీంతో దరఖాస్తుల ద్వారా వచ్చే ఆదాయం తగ్గే అవకాశం ఉంది. దరఖాస్తు ఫీజు రూ.3లక్షల వరకు నాన్‌రిఫండబుల్ కావడంతో ఎన్ని ఎక్కువ దరఖాస్తులు వస్తే ప్రభుత్వానికి అంత ఆదాయం సమకూరుతుంది. గతంలో ఈ రుసుము రూ.2లక్షలు ఉండగా, నూతన పాలసీ ప్రకారం ఫీజు మొత్తాన్ని రూ.3లక్షలకు ప్రభుత్వం పెంచింది. ఫీజు పెరగడం కూడా దరఖాస్తులు తక్కువ వచ్చేందుకు కారణంగా తెలుస్తోంది.

ఇప్పటివరకు 329 దరఖాస్తులు

జిల్లాలో 154 మద్యం రిటైల్ దుకాణాలకు ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా, ఇప్పటివరకు 98 దుకాణాలకు సంబంధించి 329 దరఖాస్తులు వచ్చాయి. మంగళవారం ఒక్కరోజే 154 దరఖాస్తులు రావడంతో రానున్న నాలుగురోజులు భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనావేస్తున్నారు. జిల్లాలోని 154 దుకాణాల్లో ఎస్టీలకు నాలుగు, ఎస్సీలకు 14, గౌడ సామాజికవర్గానికి 34 దుకాణాలు కేటాయించారు. జనరల్ దుకాణాలకు, ప్రధానంగా మండలాల్లో ఒక్కే దుకాణం ఉన్న చోట, పట్టణాల్లో, జాతరలు, ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లోని దుకాణాలు, జాతీయరహదారులు, పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లోని దుకాణాలకు భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు భావిస్తున్నారు.

గతంలో భారీ ఆదాయం

జిల్లాలో 2023లో జరిగిన మద్యం టెండర్లలో భారీగా దరఖాస్తులు నమోదయ్యాయి. ఆ సమయంలో రూ.2లక్షల నాన్ రిఫండబుల్

- మిగతా 8వ పేజీలో...

మద్యం దుకాణాలకు స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవాలి



రామగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): 2025-27 సంవత్సరానికి మద్యం టెండర్లకు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ 21 ఏళ్లు నిండి ఉన్నవారు రూ.3లక్షల నాన్ రిఫండబుల్ డీడీతో దరఖాస్తు సమర్పించాలన్నారు. ఎవరైనా సిండికేట్‌గా ఏర్పడి తక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడానికి కారణమైతే, ప్రభుత్వ ఆదాయానికి నష్టం వచ్చినట్లు చేస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18 చివరి తేదీ అని పేర్కొన్నారు.

- సంతోష్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

మసకబారిన తెల్లబంగారం

- చేతికొచ్చే దశలో నేలపాలు
- పంట దెబ్బతినడంతో తొలగిస్తున్న రైతులు

మిర్యాలగూడ వ్యవసాయం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నా పేరు మల్లికంటి శంకర్. త్రిపురారం మండలం జి.అన్నారం మా గ్రామం. నేను ఈ ఏడాది ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశా. జూన్ మొదటి వారంలో వర్షం కురియడంతో పత్తి విత్తనాలు విత్తా. తరువాత కరువు పరిస్థితులు ఏర్పడటంతో విత్తనాలు మొలకెత్తలేదు. అదే నెల 30న మళ్లీ విత్తనాలు వేశా. రెండు సార్లు కలిపి ఎకరానికి ఆరు ప్యాకెట్లు విత్తనాల లెక్కన సుమారు రూ.5,400 వరకు ఖర్చు వచ్చింది. ఇప్పటి వరకు మూడు సార్లు ఎరువులు, రెండు సార్లు మందులు, కలుపు తీత, దుక్కి. ఖర్చులు కలిపి ఎకరాకు రూ.25వేల వరకు పెట్టుబడి వచ్చింది. మొత్త ఆరు ఎకరాలకు రూ.1.50లక్షల వరకు వ్యయం అయింది. జూలై నెలలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదు. దీంతో పంట ఎదుగుదల లోపించింది.



వర్షాలకు దెబ్బతిన్న పత్తితో రైతు శంకర్

ఆగస్టు మొదటి వారంలో వర్షాలు మొదలు కావడంతో పూత, కాయ దశలో పంట బాగా దెబ్బతిన్నది. మిగిలిన కాయ నుంచి పత్తి తీయడం మొదలు పెట్టే సరికి వరుసగా కురుస్తున్న వర్షాలకు కాయలో నీళ్లు చేరి చేతికి రాకుండాపోయింది. ఎకరానికి రెండు మూడు దఫాలుగా తీస్తే కనీసం 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఇప్పటి వరకు క్వింటా పత్తి చేతికి రాలేదు. ఎకరానికి రూ.10వేలు కౌలుతో పాటు పెట్టుబడి రూ.25వేలు కలిపి మొత్తం రూ.35వేల వరకు నష్టం వచ్చింది. పంట పూర్తిగా దెబ్బతినడంతో మూడు ఎకరాల్లో పంట తీసేసి రబీలో వరి నాటేందుకు మడులు సిద్ధం చేస్తున్న. ఏడాది పత్తి సాగు చివరకు కన్నీళ్లు మిగిల్చింది.

● వివరాలు 6లో..

సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



సదర్ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం ఎన్జీ కళాశాల మైదానంలో ఈనెల 25న నిర్వహించే యాదవుల సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సదర్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు మద్దిశ్రీనివాస్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు, కాంగ్రెస్ సీనియర్ నేత అల్లి సుభాష్‌యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో యాదవ సంఘం నేతలతో కలిసి సదర్ సమ్మేళనం పోస్టర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని సదర్ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవానికి యాదవ ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదవ బంధువులంతా హాజరై ఐక్యత చాటాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జీవీ.యాదవ్, విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అల్లి వేణుయాదవ్, యాదవ సంఘం నాయకులు బెల్లి నాగరాజు, గంగుల వంశీచందు, వెంకన్న, రవి, మల్లేష్, యాదగిరి, పవన్, లింగయ్య, శివ, శంకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

మునుగోడు రూరల్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పులిపలుపుల రైతు వేదికలో ప్రభుత్వం వంద శాతం సబ్సిడీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కపాస్ కిసాన్ యాప్‌ను పత్తి రైతులు ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. పత్తి విక్రయానికి ఈ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని సమీపంలోని జిన్నింగ్ మిల్లులో విక్రయించవచ్చన్నారు. సీసీఐ నాణ్యతా ప్రమాణాల మేరకు పత్తి తీసుకెళ్లి మద్దతు ధర పొందాలన్నారు. తేమ 8శాతం ఉంటే క్వింటాకు రూ.8,110, తేమ 9శాతం ఉంటే రూ.8,028, 10శాతం ఉంటే రూ.7,947, 11శాతం ఉంటే రూ.7,866, 12శాతం ఉంటే రూ.7,785 వరకు ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఏ బి.వేణుగోపాల్, వ్యవసాయాధికారి పద్మజ, మల్లేష్, ఏఈవోలు మాదగోని నర్సింహగౌడ్, వహీద్, యాదగిరి, నిఖిల్, వెంకటేష్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక

ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని ఏఐసీసీ పరిశీలకుడు మహంతి బిస్వాల్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయ విహార్ అతిథి గృహంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారికే కాంగ్రెస్ పదవులు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఒక విజన్‌తో పనిచేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన కార్యకర్తలు, ముఖ్య నాయకుల నుంచి ఆయన అభిప్రాయ సేకరణ చేశారు. అందులో బీసీ సామాజికవర్గం నుంచి అనుముల మండలానికి చెందిన రాజారమేష్‌యాదవ్, నిడమనూరు మండలానికి చెందిన కొండేటి మల్లయ్య పేర్లను ఎక్కువగా సూచించినట్లు ఆయన తెలిపారు. ఏది ఏమైనా అధిష్ఠానం నిర్ణయం మేరకే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందన్నారు. కాగా, డీసీసీ అధ్యక్ష పదవి రాజరమేష్ యాదవ్ దరఖాస్తు చేశారు. ఏఐసీసీ పరిశీలకుడిని కొండేటి మల్లయ్య శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన సాగర్ ప్రధాన డ్యాంను తిలకించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత, జిల్లా మహిళాఅధ్యక్షురాలు గోపగాని మాధవి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఎన్జీ కళాశాలలో మార్నింగ్ వాక్ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇతర అధికారులు

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసేలా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే దిగుమతి చేసుకోవాలని, ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీల సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలులో భాగంగా మిల్లర్లు ఐదు రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలన్నారు. మిల్లర్ల సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అనంతరం మద్దతు ధరపై రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం తరఫున ప్రభుత్వ వైద్యశాలకు ఎక్స్‌రే యంత్రాన్ని అందించడంపై కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డీఎం గోపికృష్ణ, వ్యవసాయాధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీనివాస్, నారాయణ, భద్రాద్రి, యాదగిరి పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

(ఆంధ్రజ్యోతి, కనగల్, చిట్యాల): ఐకేపీ కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండలంలోని దోరెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. చిట్యాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ, రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రం వద్ద తాగునీరు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. వర్షాలకు ధాన్యం రాశులు తడవకుండా టార్పాలీన్లు అందుబాటులో ఉంచాలన్నారు. దోరెపల్లి కేంద్రానికి పెద్దమొత్తంలో ధాన్యం రానున్న నేపథ్యంలో విశాలమైన స్థలానికి తరలించాలన్నారు. ఇదిలావుంటే శాబ్దులాపురం, రేగట్టే, పొనుగోడు, రాంచంద్రాపురం, మదనాపురం, బుడమర్లపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో ఎ.శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎస్‌వో వెంకటేశం, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో సుమలత, డీపీఎం రామలింగయ్య, ఏవో అమరేందర్‌గౌడ్, ఎంపీవో వీరబాబు, ఏపీఎం మైసేశ్వర్‌రావ్, రాయల రాజేశ్వరి, విజయ, ప్రభాకర్, ఇద్దయ్య, చిట్యాల మార్కెట్ కార్యదర్శి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో సింథటిక్ ట్రాక్

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. మంగళవారం ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానంలో క్రీడా సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్‌కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటుపై దృష్టి సారిస్తామన్నారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు, గోనారెడ్డి, శౌరయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి, సరళ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సీడీపీవో టి.నిర్మల



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీడీపీవో నిర్మల

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు, బాలింతలతో పాటు ఐదేళ్లలోపు చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సీడీపీవో టి.నిర్మల అన్నారు. మంగళవారం పట్టణంలోని బోయవాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, మాన్యం చెల్కలోని ఉర్దూ మీడియం బాలికల పాఠశాలలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మానవ పరిణామ క్రమంలో ఆహార అలవాట్లలో సమతుల్యత పాటించడంపై ఎవ్వరికీ తగిన అవగాహన లేదన్నారు. అందుకే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధకశక్తి పెరగడంతోపాటు రక్తహీనత, విటమిన్ లోపాలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జయమ్మ, సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజద్, అంగన్‌వాడీ టీచర్లు గుత్తా జ్యోతి, కవిత, ప్రేమలత, స్వరూప, అయేషా, ఉమేరా, రాజేశ్వరి, భారతి, లక్ష్మమ్మ, పద్మావతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

18న బంద్‌ను విజయవంతం చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రామరాజు



బీసీ సంఘాల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

నల్లగొండ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించేందుకు జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరిరామరాజు పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలో జరిగిన బీసీ సంఘాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం అయ్యాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. జనాభాలో 60శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 9కి వ్యతిరేకంగా రెడ్డి జాగృతికి చెందిన నాయకులు అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. దీనికి నిరసనగా 17న నల్లగొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. బీసీ సంఘాల మేధావులు, యువకులు, విద్యార్థులు, మహిళలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలన్నారు. సమావేశంలో నాయకులు దుడుకు లక్ష్మీనారాయణ, కంది సూర్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, మిర్యాల యాదగిరి, కేశబోయిన శంకర్, నల్లసోమ మల్లయ్య, చీర పంకజ్‌యాదవ్, నకిరేకంటి కాశయ్య, పిల్లి రామరాజు, గండిచెరువు వెంకన్న, చిలుక రాజు సతీష్, చిలుకరాజు చెన్నయ్య, వైద్యుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధం జీవన విధానాన్ని తెలిపే మార్గం

ప్రొఫెసర్ మహేష్ దియోకర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మహేష్ దియోకర్

నాగార్జునసాగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): బౌద్ధం మతం కాదని, అది జీవన విధానం తెలిపే ధమ్మ మార్గమని పూణేకు చెందిన ప్రొఫెసర్ మహేష్ దియోకర్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధమ్మ విజయ దశమి వేడుకల్లో ఆయన మాట్లాడారు. అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజును ధమ్మ విజయ దశమిగా నిర్వహిస్తారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడా అక్టోబరు 14న బౌద్ధాన్ని స్వీకరించారని పేర్కొన్నారు. బౌద్ధ ధమ్మంలో సమత, మమత, సహోదర తత్వం విరాజిల్లిందన్నారు. పాళీ భాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుములలకు చక్రవర్తి అశోకుడు విస్తరింపజేశాడని తెలిపారు. అలాగే సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు మనిషిలో ప్రేమ, కరుణ, సద్ధర్మాన్ని సాధించడానికి బుద్ధ ధమ్మను అంబేడ్కర్ పాటించారన్నారు. భావితరాలకు బౌద్ధం గొప్పతనాన్ని తెలయజేయాలంటే ఇక్కడ బౌద్ధ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, తెలంగాణకు ల్యాండ్ మార్క్‌గా బుద్ధవనం నిలుస్తుందన్నారు. బుద్ధిస్ట్ స్టడీస్‌లో సర్టిఫికెట్ ప్రోగ్రాంను అందించేందుకు, బుద్ధవనంలో విశ్వవిద్యాలయ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో బుద్ధవనంలో బౌద్ధ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, త్వరలో రూ.25కోట్ల వ్యయంతో బుద్ధవనంలో బుద్ధుడి జీవిత విశేషాలను తెలిపే 2,500 చిత్రాలతో డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తొలుత బుద్ధుడి పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహాస్తూపంలో ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో బీసీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, బుద్ధవనం ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, డీటీవో శివాజీ, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనాయక్ బాధితులు అధైర్యపడొద్దు : ఎస్పీ

6

పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాడ్గులపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 15వరకు నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని పశువైద్యశాలలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించగా 70 పశువులకు గర్భకోశ చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యులు విక్రమ్, సాయిరాం, సిబ్బంది శ్రీలత, జయమ్మ, శోభన్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, రాకేష్, నవీన్, క్రాంతి, రైతులు పాల్గొన్నారు.

గొడకొండ్ల గోపాలస్వామి ఆలయంలో దామోదర హారతి

చింతపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడకొండ్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో దామోదర హారతిని వైభవంగా నిర్వహించారు. వైష్ణవ ఆచారం ప్రకారం ఆలయంలో ముందుగా విశ్వక్సేనపూజ చేసి అభిషేకం అనంతరం తర్వాత వేణుగోపాలస్వామికి హారతి ఇచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వైద్యుల ప్రవీణ్‌కుమార్‌శర్మ, చైర్మన్ అల్వాల జంగయ్య, ప్రొద్దుటూరి దేవేందర్ లలిత దంపతులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేయవద్దు

● 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి
● బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ, రాస్తారోకో



బంద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘాల నాయకులు

మిర్యాలగూడ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల విషయంలో అన్యాయం చేయవద్దని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మిర్యాలగూడ డివిజన్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు ఆపడం నోటికాడి ముద్దను లాక్కోవడమేనన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకమన్నారు. ఈ ఘటన దేశ చరిత్రలోనే మొదటిదన్నారు. బీసీ రిజర్వేషన్లను పార్టీ పరంగా ఒప్పుకోబోమన్నారు. చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కు నాగేశ్వర్‌రావు, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని బీసీ విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ గాదగోని మహేష్‌గౌడ్ కోరారు. స్థానిక అమరవీరుల పార్కులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ చైర్మన్‌గా మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 42శాతం రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 18న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బంద్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గుండెబోయిన నాగేశ్వరరావు, నాగేందర్, రామకృష్ణ, మురళీ, కృష్ణ, అశోకచారి, సావిత్రి, జయమ్మ, సైదులు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో ప్రమాద ఘంటికలు


▸▸ దేవరకొండ కాలనీల శివారులోకి చేరిన వర్షపు నీరు ▸▸ చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల విజ్ఞప్తి



కాలనీలోకి చేరిన వర్షపునీరు

దేవరకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మున్సిపాలిటీలోని శివారు కాలనీల్లో ఇటీవల వర్షపునీరు, డ్రైనేజీ కాలువల నీరు నిలువ ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల వర్షాలకు 3వ వార్డులోని ఇస్లాంపూర్ కాలనీ శివారు లోతట్టు ప్రాంతాలకు వర్షపునీరు భారీగా చేరింది. దీంతో కాలనీకి చెందిన సత్తయ్య అనే వృద్ధుడు బహిర్భూమి అవసరాలకు వెళ్లి నీటి మడుగులో కొట్టుకుపోగా గమనించిన స్థానికులు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన మునిసిపల్ సిబ్బంది తాడు సహాయంతో వృద్ధుడిని ఒడ్డుకు చేర్చి కాపాడారు. మళ్లీ వర్షం రావడంతో వర్షపునీరు భారీగా పెరగడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కాగా 10వ వార్డు శివారులో డ్రైనేజీ ధ్వంసమై మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది. దీనికితోడు వర్షపునీరు చేరడంతో కాలనీలోనే నీరు నిలవడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కాలనీలోని చిన్న పిల్లలు బయటకు వెళ్లి ఆడుకోవాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు తెలుపుతున్నారు. మున్సిపల్ సిబ్బంది, అధికారులు స్పందించి నిలువ ఉన్న వర్షపునీరును తొలగించి డ్రైనేజీ కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


కాలనీ ఇళ్ల మధ్యలోకి మురుగునీరు, వర్షపునీరు చేరింది



పట్టణంలోని 10వ వార్డు శివారుకాలనీలో డ్రైనేజీ కాలువ పగిలిపోయి దుర్గంధం వాసన వస్తుంది. దీనికితోడు వర్షపునీరు చేరడంతో కాలనీలో ఇళ్ల మధ్యలోకి వర్షపునీరు చేరింది. ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే దుర్గంధం వాసనతో భయపడే పరిస్థితి. మున్సిపల్ అధికారులు కాలువల నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్టి డ్రైనేజీ కాలువలను నిర్మించాలి.

\- రమావత్ వంశీ, 10వ వార్డు

వర్షపునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటాం



దేవరకొండ మున్సిపాలిటి పరిధిలోని శివారు కాలనీలలో వర్షపునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలలోని కాలనీలకు వర్షపునీరు చేరుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మున్సిపల్‌శాఖ నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపడుతాం. డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపడుతాం.

\- సుదర్శన్, మునిసిపల్ కమిషనర్ దేవరకొండ

సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

● సీడీపీవో చంద్రకళ



అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిస్తున్న సీడీపీవో చంద్రకళ

వేములపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సీడీపీవో చంద్రకళ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలబాలికలకు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కలిగించడంతోపాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, విద్యతో కలిగే లాభాలను వివరించారు. బాల్య వివాహాలు, డ్రగ్స్ అధిక చక్కెర, నూనె, పప్పుల వల్ల కలిగే అనర్థాలపై తగిన అవగాహనతో ఉండాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలతోపాటు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు రమేష్, సీహెచ్‌వో ప్రవీణ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పరిమి రజిని, నాగమణి, హెల్త్ సూపర్‌వైజర్ శాంతాకుమారి, ఏఎన్ఎంలు శైలజ, కవిత, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మండలపరిధిలోని చింతకుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.మంజుల విద్యార్థులకు పౌష్టికాహార ప్రాధాన్యత, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, దామోదర్‌రెడ్డి, లింగయ్య, వెంకటాచారి, గోపికృష్ణ, గీత, రవి, అంజిరెడ్డి, హేమలత, నవనీత, జానకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు మణెమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పదవిని ఎస్సీలకు ఇవ్వాలి

హాలియా, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్యకు కేటాయించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ నాయకులు కోరారు. మంగళవారం ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అల్లంపల్లి జానయ్య, నకిరేకంటి సైదులుమాదిగ, బూడిద విజయ్, తక్కెళ్లపల్లి సైదులు, కొండ భాస్కర్, వీరయ్య, మెండే వెంకన్న, పోలే రవి, యడవల్లి రంజిత్, గార్లపాటి గోవర్ధన్, అనుముల అంజి, నరేందర్, సింగారపు నగేష్, పోలే మధు, శేఖర్, కొండల్, రమేష్, శ్రీరాములు, రామాంజి, వెంకన్న, నాగరాజు, అనిల్, విజయ్ పాల్గొన్నారు.

విహారయాత్రలో విషాదం

దేవరకొండ, నేరేడుగొమ్ము, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విహారయాత్రకు వచ్చి పడవలో నీట మునిగి గల్లంతైన సంఘటన నేరేడుగొమ్ము మండలం వైజాగ్ కాలనీలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. నేరేడుగొమ్ము ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం ఖానాపూర్‌కు చెందిన పిన్నపల్లి పృథ్వీరాజ్(26)తోపాటు అతని మిత్రులైన సురేష్, శ్రీకాంత్, నితిన్‌రెడ్డి, శంకర్‌లు వైజాగ్ కాలనీకి చేరుకొని బోటులో విహారయాత్రకు బయలుదేరారు. ఈ క్రమంలో పృథ్వీరాజ్ బోటు నుంచి అదుపు తప్పి కృష్ణానదిలో పడిపోయి గల్లంతయ్యాడు. గమనించిన మిత్రులు వెంటనే ఒడ్డుకు చేరుకొని, నేరేడుగొమ్ము ఎస్ఐ నాగేంద్రబాబుకు సమాచారం అందించగా, వెంటనే పోలీసులతో సంఘటనాస్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహకారంతో రాత్రి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

చందంపేట, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గ్రీన్‌చానల్ ద్వారా ఇస్తానని, ఇప్పటివరకు కనీసం ఒక నెల వేతనం కూడా చెల్లించకపోవడం బాధాకరమన్నారు. వేతనాలు రాకపోవడంతో కార్మికుల నిత్యావసరాలు, స్కూల్ ఫీజులు, కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీసవేతనం నెలకు రూ.25వేలు ఇచ్చి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, లేదంటే దీపావళి తర్వాత నిరవధిక సమ్మె చేస్తామన్నారు. కార్యక్రమంలో మల్లయ్య, రమావత్ బోజ్యానాయక్, దేవరాజ్, ఇద్దయ్య, దేవచారి పాల్గొన్నారు.

పొగాకు ఆరోగ్యానికి హానికరం

దేవరకొండ, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పొగాకు ఆరోగ్యానికి హానికరమని దేవరకొండ మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీయూత్ అనే కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్ సఫియా, హెల్త్ అసిస్టెంట్లు లింగయ్య, వినోద్, వైస్ ప్రిన్సిపల్ కోటయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడి హేయమైన చర్య

పెద్దవూర, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు సీజేఐ గవాయ్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని దళిత సంఘాల నాయకులు ముదిగొండ వెంకటేశ్వర్లు, దొంతాల నాగార్జున అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మహనీయుల విగ్రహాల ఎదుట దళిత సంఘాల నాయకులు నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తంచేసి మాట్లాడారు. కార్యక్రమంలో దళిత సంఘం సీనియర్ నాయకులు దోరెపల్లి మల్లయ్య, కర్నాకర్, రవికుమార్, శంకర్, ప్రభాకర్, సైదులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి రూ.20 ప్రీమియంతో 18 నుంచి 70 ఏళ్ల వారికి బీమా వర్తిస్తుందన్నారు. సమావేశంలో మేనేజర్ జ్ఞానేశ్వరి, నవీన్, బక్కయ్య, శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

● ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలగుడు ప్రభావతి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలగుడు ప్రభావతి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2026 జనవరి 15 నుంచి 28 వరకు రాష్ట్ర రాజధానిలో నిర్వహించనున్న ఐద్వా మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవనున్నట్లు తెలిపారు. అనంతరం కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో మనుల అరుణ, కౌసల్య, మణెమ్మ, లలిత, నిర్మల, నాగలక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జబ్బార్ గుండెపోటు వచ్చినప్పుడు సీపీఆర్ ఏవిధంగా చేయాలి? అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.కె.నాగేశ్వర్‌రావునాయక్, రాణి ఉన్నారు.

ఉరుములు, మెరుపులతో వర్షం

● నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

దేవరకొండ, చింతపల్లి, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): దేవరకొండ, చింతపల్లిలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వర్షానికి పట్టణంతోపాటు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గత నాలుగు రోజులుగా వరుసగా వర్షాలు కురుస్తుండడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి చేతికొచ్చే సమయానికి వర్షం కురుస్తుండడంతో పత్తి తడుస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి

గుర్రంపోడ్, అక్టోబరు 14, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజలకు బాకీ ఉన్న విషయాన్ని తెలపాలని బీఆర్ఎస్ రాష్ట్రనేత పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయక, ఎన్నికలవేళ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల పేరిట కాంగ్రెస్ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. పార్టీ అధిష్ఠానం సూచన మేరకు ఎంపికైన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, ఎన్నికల్లో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని ఎన్నికలవేళ విభేదాలు వీడి ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వజ్జ ధనుంజయ, కూనూరు సైదిరెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, కామల్ల రాములు, జాల మల్లేశం, శ్రీను పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన వాస్తు సిద్ధాంతి

మిర్యాలగూడ టౌన్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) బి. శివధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ప్రముఖ వాస్తు సిద్ధాంతి, వాస్తు రత్న అవార్డు గ్రహీత మామిడి సత్యనారాణ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డీజీపీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపానన్నారు.

మద్యం టెండర్లకు నాలుగురోజులే గడువు

(5వపేజీ తరువాయి)

ఫీజు కొనసాగింది. అప్పుడే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఆ ఎక్సైజ్ సంవత్సరం పరిధిలోకి వస్తాయనే అంచనా ఉండటం, అంతకుముందే జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో భారీగా మద్యం విక్రయాలు నమోదవడం వంటి కారణాలతో ఆ ఏడాది టెండర్ల గిరాకీ భారీగా కొనసాగిందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. గతంలో మొత్తం 155 దుకాణాలకు 7,057 దరఖాస్తులు రాగా, రూ.141.114కోట్ల ఆదాయం ప్రభుత్వానికి దరఖాస్తు ఫీజుల రూపంలో సమకూరడం రికార్డుగా నమోదైంది.

నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలి

మునుగోడు నియోజకవర్గంలో ఈసారి మద్యం విచ్చలవిడి అమ్మకాలను ప్రోత్సహించేదిలేదని, బెల్ట్‌దుకాణాలు, పర్మిట్ రూములు నడవనిచ్చేది లేదని, మద్యం దుకాణాలు సైతం సాయంత్రం 4 నుంచి 10గంటల లోపే నిర్వహించాలని సూచించడంతో పాటు, నియోజకవర్గంలోని దుకాణాలకు ఇతర ప్రాంతాల వారు టెండర్లు వేసి ఇబ్బందులు పడవద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్వయంగా హెచ్చరిస్తుండడంతో కలకలం రేగింది. మంగళవారం ఈ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇక్కడ అమలు చేయాల్సిన మార్పులపై ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సైతం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు స్పష్టమైన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు మద్యం దుకాణాలకు ఎవరైనా నిరభ్యంతరంగా దరఖాస్తు చేయాలని సూచించారు. ఎవరి ఒత్తిడి లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా స్వయంగా దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. ఎవరైనా సిండికేట్‌గా మారి దరఖాస్తులు తక్కువగా రావడానికి కారణమయ్యారని తేలితే ఆ దుకాణాలకు రీనోటిఫై చేసి మళ్లీ దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టిన వారిపై చట్టపర చర్యలు తీసుకుంటామని సైతం ప్రకటించారు. మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనల మేరకు ఉదయం 10 నుంచి రాత్రి 10గంటల వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు జిల్లా కేంద్రం రామగిరిలో ఉన్న జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో, కేంద్రీయవిద్యాలయ సమీపంలోని ఎక్సైజ్‌స్టేషన్ వద్ద, హైదరాబాద్‌లోని నాంపల్లి ఎక్సైజ్‌శాఖ ప్రధాన కార్యాలయం వద్ద దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ నాలుగురోజుల్లో ఆశించిన రీతిలో దరఖాస్తులు వస్తాయని ఆశాభావంతో ఉన్నారు.